

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 121 | శుక్రవారం 01 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3


## సలాం సన్‌రైజర్స్... ముంబైపై సంచలన ఛేజింగ్ విజయం



## టీఅమ్ స్పిరిట్‌తోనే అవార్డే సాధించా



**మనమంతా కలసికట్టుగా పనిచేస్తే అద్భుతాలు**

**'డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్' కార్యక్రమంలో బాబు**

టీమ్ ఏపీ కృషితోనే బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మంత్రులు, అధికారులు, ఉద్యోగులే రియల్ విన్నర్స్ అని పేర్కొన్నారు. భవిష్యత్ లక్ష్యాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధి వ్యూహాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. విభజన నుంచి అభివృద్ధి వరకు ఈ సమావేశంలో కీలక చర్చలు జరిగాయి. గురువారం బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు సీఎంకు వచ్చినందుకు మంత్రులు,




# మోదీ పర్యటన ఎఫెక్ట్..

**టీడీపీ మహానాడు వేదికపై వీడని ఉత్కంఠ**

**శ్రీకాకుళం బదులు నెల్లూరులో నిర్వహించే యోచనలో అధిష్ఠానం**

**ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో మార్పుపై టీడీపీలో చర్చ**

**నెల్లూరులో అనువైన ప్రాంతాలపై పార్టీ నేతల పరిశీలన**

**వేదిక మార్పుపై త్వరలో సీఎం చంద్రబాబు తుది నిర్ణయం**

2లో

**మహానాడు వేదికపై ఉత్కంఠ..**

**శ్రీకాకుళం నుంచి నెల్లూరుకు మార్పు?**

## నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. 17 మంది మృతి



**జల్‌జలాలో జరిగే వైశాఖ పౌర్ణమి వేడుకలకు వెళ్తుండగా ప్రమాదం**

**అదుపుతప్పి 700 మీటర్ల లోయలో పడిన ప్రైవేటు జీపు**

**వర్షం కారణంగా బురద ఏర్పడి వాహనం జారిపడిందన్న పోలీసులు**

నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోల్పా జిల్లాలోని పర్వత ప్రాంతంలో ఒక జీపు అదుపుతప్పి 700 మీటర్ల లోయలో పడిపోయింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న వారిలో

## కూటమిని కూల్చేదాకా నిద్రపోను

**అంబటి రాంబాబు ప్రకటన**



సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కడప జిల్లా వేంపల్లి పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. సీఐ నరసింహులు ఆయన్ను విచారించారు. తెదేపా మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఫిర్యాదు మేరకు ఫిబ్రవరి 1న పోలీసులు అంబటిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. విచారణ అనంతరం అంబటి రాంబాబు పులివెందుల బయలుదేరారు. తప్పుడు వాగ్దానాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని కూలదోసే దాకా తగ్గేదే లేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు. తనపై బనాయించిన అక్రమ కేసుల విచారణలో భాగంగా గురువారం ఆయన జిల్లాకు వచ్చారు.

## రాష్ట్ర సంక్షేమం కోసం రాజశ్యామల యాగం

**సొంతూరులో యాగం నిర్వహణపై మంత్రి పార్థసారథి**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారథి రాజశ్యామల యాగం నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పేర్లపై ప్రత్యేకంగా ఈ యాగాన్ని చేశారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని తన సొంత గ్రామమైన కారకంపాడులో రాజశ్యామల యాగాన్ని మంత్రి పార్థసారథి నిర్వహించారు. పెద్దఎత్తున హోమ గుండాన్ని నిర్మించి, పండితులతో యాగం జరిపించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మంత్రి కోరుకున్నారు. ఈ యాగంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మరోవైపు కూటమి శ్రేణులూ పెద్దఎత్తున తరలివచ్చారు. రాజశ్యామల యాగంతో మంత్రి పార్థసారథి స్వగ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. హిందూ సంప్రదాయాల ప్రకారం రాజకీయ విజయం, శత్రువులపై పైచేయి, అపారమైన జ్ఞానం, కీర్తి ప్రతిష్ఠల కోసం రాజశ్యామల యాగాన్ని చేస్తుంటారు.

# పెట్టుబడుల హబ్‌గా ఎపి

**టైటాన్ డిఫెన్స్ గ్రూప్ ప్రతినిధుల ఆసక్తి**

**మంత్రి బిసి జనార్ధన్ రెడ్డితో ప్రతినిధుల భేటీ**



## ఏపీకి భారీగా నిధులు మంజూరు చేసిన కేంద్రం..



**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏపీకి రూ. 1,192 కోట్ల నిధులు మంజూరు**

**నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి పెమ్మసాని**

**గ్రామీణ కుటుంబాలకు ఆదాయ భరోసా కల్పించడమే తమ లక్ష్యమని వెల్లడి**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏపీకి కేంద్ర ప్రభుత్వం రూ. 1,192.16 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధుల్లో సింహభాగం, అంటే రూ. 1,123.15 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్ కింద కేటాయించారు. దీనివల్ల గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, చెరువుల పూడికతీత వంటి శాశ్వత ప్రాతిపదికన నిర్మించే పనులకు ఊతం లభిస్తుంది. మిగిలిన రూ. 69.01 కోట్లు అడ్మిన్ కాంపోనెంట్ కోసం వినియోగించనున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ నిధులు ముందుగానే మంజూరు కావడం గమనార్హం.కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈ నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేశారు. లక్షలాది మంది కూలీలకు వేతనాలు నేరుగా అందేలా పారదర్శక వ్యవస్థను

## లోకేష్ 100 రోజుల ప్రణాళిక ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపింది:



ఆంధ్రప్రదేశ్‌లో విడుదలైన పదో తరగతి ఫలితాలపై రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత హర్షం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి, ఆయన ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం లోకేష్ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగానే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పు కనిపిస్తోందని అన్నారు. ఈసారి పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం గతేడాది 81.14 శాతం నుంచి 85.25 శాతానికి పెరగడం సంతోషకరమని

**పదో తరగతి ఫలితాలపై మంత్రి లోకేష్‌ను ప్రశంసించిన హోంమంత్రి అనిత**

**లోకేష్ 100 రోజుల ప్రణాళిక సత్ఫలితాలనిచ్చిందని వెల్లడి**

**గతేడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం 81.14 శాతం నుంచి 85.25 శాతానికి పెరిగిందని హర్షం**

**పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందని వెల్లడి**

**ఫెయిలైన విద్యార్థులు నిరాశ చెందవద్దని సూచన**

## తమిళనాడులో విజయ్ పార్టీ కీలకం కానుందా?

**మే 4న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు**

**డీఎంకే గెలుస్తుందని అంచనా వేసిన అత్యధిక సర్వేలు**

**మెజారిటీకి స్వల్ప దూరంలో నిలుస్తుందని మరికొన్ని సర్వేల అంచనాలు**

**దీనితో విజయ్‌తో సంప్రదింపులకు అన్నాడీఎంకే ప్రయత్నిస్తున్నట్లు కథనాలు**

2లో



# ఏపీకి భారీగా నిధులు మంజూరు చేసిన కేంద్రం..

బలోపేతం చేస్తామని, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా, గ్రామీణ కుటుంబాలకు ఆదాయ భరోసా కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిపథంలో దూసుకుపోతోందని పెమ్మసాని అన్నారు. కేంద్రం విడుదల చేసిన ఈ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తామని తెలిపారు. నిన్ననే దీనదయాళ్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ పథకం కింద రూ. 207 కోట్లు విడుదల కాగా, నేడు ఉపాధి హామీ నిధులు రావడం... రాష్ట్ర అభివృద్ధిపై కేంద్రం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధను ప్రతిబింబిస్తోంది.

## లోకేష్ 100 రోజుల ప్రణాళిక ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపింది:

మంత్రి అనిత పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో 78.39 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం, బాలికలు 87.90 శాతం ఉత్తీర్ణతతో బాలుర కంటే ముందుండటం శుభపరిణామమని తెలిపారు. లోకేష్ దార్శనికతకు, పక్కా ప్రణాళికకు ఈ ఫలితాలే నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. జిల్లాల వారీగా ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో, విజయనగరం మూడో స్థానంలో, అనకాపల్లి ఆరో స్థానంలో నిలవడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులకు మంత్రి అనిత అభినందనలు తెలిపారు. అదే సమయంలో, పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు నిరుత్సాహపడకుండా, పట్టుదలతో మళ్లీ ప్రయత్నించి విజయం సాధించాలని ఆమె సూచించారు.

# తమిళనాడులో విజయ్ పార్టీ కీలకం కానుందా?

234 స్థానాలు కలిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చే నెల 4వ తేదీన వెల్లడి కానున్నాయి. ఎగ్జిట్ పోల్ సరళిని చూస్తే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే మరోసారి అధికారంలోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. కొన్ని సర్వేలు డీఎంకే మేజిక్ ఫిగర్‌కు కొద్ది దూరంలో ఉంటుందని అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో అన్నాడీఎంకే విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీతో సంప్రదింపులు జరపడానికి సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. డీఎంకే, అన్నాడీఎంకేలు మేజిక్ ఫిగర్‌కు దగ్గరగా ఆగిపోతే, విజయ్ పార్టీ కీలకంగా మారుతుందని భావిస్తున్నారు. విజయ్ పార్టీకి 4 నుంచి 30 సీట్ల వరకు వస్తాయనే అంచనాలు వెలువడ్డాయి. యాక్సిస్ మై ఇండియా ఒక్కటే టీవీకే పార్టీ 98 నుంచి 120 సీట్ల వరకు గెలుచుకుంటుందని తెలిపింది.యాక్సిస్ మై ఇండియా అంచనాల ప్రకారం విజయ్ పార్టీ 98 నుంచి 120 సీట్లు గెలుచుకుని, డీఎంకే నేతృత్వంలోని కూటమితో సమానంగా నిలుస్తుందని తెలిపింది. డీఎంకే - కాంగ్రెస్ కూటమి 92 నుంచి 110 సీట్లు, ఎన్డీయే 22 నుంచి 32 సీట్లు గెలుచుకుంటాయని అంచనా వేసింది. ముఖ్యమంత్రి పదవికి విజయ్ అత్యంత ప్రాధాన్యత కలిగిన అభ్యర్థిగా 37 శాతం మద్దతుతో నిలిచారని, 35 శాతం మద్దతుతో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కంటే స్వల్పంగా ముందున్నారని కూడా ఈ ఎగ్జిట్ పోల్ తెలిపింది. యువ ఓటర్లలో టీవీకేకు బలమైన మద్దతు ఉందని వెల్లడించింది. 18 నుంచి 19 ఏళ్ల మధ్య వయసున్న తొలిసారి ఓటు వేస్తున్న వారిలో 68 శాతం, 20 నుంచి 29 ఏళ్ల మధ్య వయసున్న వారిలో 59 శాతం, 30 నుంచి 39 ఏళ్ల మధ్య వయసున్న వారిలో 45 శాతం మద్దతు విజయ్‌కి ఉందని సర్వే అంచనా వేసింది.

# పోరాటాలతోనే కార్మిక హక్కులకు రక్షణ

ప్రభుత్వాలు కార్మికుల హక్కులపైనే కాక జీవితాలపైన, ప్రజాస్వామ్య హక్కులపైన, రాజ్యాంగ హక్కులపై దాడి చేస్తున్నాయి. ఈ హక్కులను కాపాడుకోవడానికి యావత్ కార్మికవర్గం పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. లేబర్‌కోడ్లను రద్దు చేయాలని, కార్మిక హక్కులు అమలు కావాలని అన్నారు. నిరంతరం కార్మిక దోపిడీ జరుగుతున్నా పాలకుల్లో చలనం లేదన్నారు. ఏటేటా మేడేలు జరుపుకోవడం తప్ప కార్మికుల పక్షాన నిర్ణయాలు తీసుకోవడం లేదని ఆయన ఆవేదన చెందారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకై మానవ హారాలు, పాదయాత్రలు, మహాప్రదర్శనలు నిర్వహించారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐదు సంవత్సరాలుగా రాజీ లేని పోరాటాలు సాగుతున్నాయి. వీటి ఫలితంగా నేటి వరకూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ముందుకు సాగలేకపోయిందన్నారు. అయితే దానిని అభివృద్ధి చేసి, దానికి గనులు కేటాయించి, మరింత పటిష్టంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం లేదన్నారు. తిరుపతి టిటిడి ఫారెస్టు కార్మికులు 38 నెలల పాటు ఆందోళనలు కొనసాగించారు. అనేక ఒత్తిళ్లు చేసినా కార్మికులు పోరాటాన్ని ఆపలేదన్నారు. విజయనగరం మిమ్స్ మెడికల్ కాలేజీ కార్మికులు 80 రోజుల పాటు పోరాటాలు చేశారు. 32 మందిపై అక్రమ కేసులు బనాయించారు. ఇద్దరు సిఐటియు నాయకులతో సహా 19 మంది కార్మికులను విశాఖ సెంట్రల్ జైలుకు 14 రోజులు రిమాండ్‌కు పంపారు. అయినా ఈ నిర్బంధాన్ని ఎదిరించి కార్మికులు పోరాటాన్ని కొనసాగించారు. నెల్లూరు మున్సిపాల్టీలో వర్క్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని అనుసరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం టెంటర్లు పిలవడానికి వ్యతిరేకంగా కార్మికులు 14 రోజుల పాటు సమరశీలంగా సమ్మె నిర్వహించారు. పోలీసు నిర్బంధాన్ని ఎదుర్కొని సమ్మెను జయప్రదంగా నిర్వహించారు. దీంతో ప్రభుత్వం టెండర్లను ఉపసంహరించుకోవడమే కాక, కార్మికులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయక తప్పలేదు. విశాఖ డెయిరీ కార్మికుల పోరాటం, సినర్జీస్ కార్మికుల సమ్మె, బ్రాండిక్స్ కార్మికుల మూడు రోజుల సమ్మె, రాజమండ్రి ఆంధ్రా పేపర్‌మిల్లు కార్మికులు 2,500 మంది 34 రోజుల సమ్మె, ఎన్‌టిఆర్ జిల్లా ముఠా కార్మికుల సమ్మెలు ఈ కాలంలో జరిగాయి. కార్మికులు పోరాటాలతో కొన్ని విజయాలు సాధించుకోగలిగారు. నెల్లూరులో జెన్కోను అదానీకి కట్టబెట్టే ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 396 రోజుల ఆందోళనను కార్మికులందరూ కలసి నిర్వహించారు. కార్మికులు, ఇంజినీర్లు కలసి సిఐటియు చొరవతో జెఎసి గా ఏర్పడి పోరాడారు. ప్రజల మద్దతు పొందారు. ప్రైవేటీకరణ ప్రతిపాదనను వెనక్కి నెట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీలు 42 రోజుల పాటు ఎస్మాను సైతం ధిక్కరించి, నిర్బంధాన్ని ఎదురించి సమరశీలంగా సమ్మె నిర్వహించారు. గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్, రిటైర్మెంట్ వయసు పెంపు, హెల్పర్ల ప్రమోషన్‌కు వయోపరిమితి పెంపు, మినీ అంగన్‌వాడీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్పు, సమ్మె కాలపు వేతనాలు తదితర జీఓలను సాధించుకున్నారు.

మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు 16 రోజుల సమ్మెను సమరశీలంగా నిర్వహించారు. వేతన పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించుకున్నారు. సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 22 రోజులు సమ్మె నిర్వహించారు. దాదాపు 8 వేల మంది ఉద్యోగులు 23 శాతం వేతన పెంపు, సమ్మె కాలపు వేతనాలు సాధించుకున్నారు. ఆశా కార్మికులు సమరశీలంగా అనేక పోరాటాలు నిర్వహించి గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్లు, ప్రసూతి సెలవులు, పదవీ విరమణ వయసు పెంపులను సాధించుకున్నారు. మధ్యాహ్న భోజనం, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్ట్ తదితర రంగాల్లోనూ పోరాటాలను నిర్వహించారు. రాజీ లేకుండా సమరశీలంగా ఫలితం వచ్చేదాకా పోరాడ్డం ద్వారా కార్మికవర్గం విజయాలు సాధించగలదని, ప్రభుత్వ విధానాలను వెనక్కి కొట్టగలదని తేటతెల్లమైందని నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ పోరాటాల వలన ఆయా కార్మికుల్లో పోరాట స్ఫూర్తిని పెంచాయి. రాష్ట్రంలో, కేంద్రంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను భవిష్యత్తులో ఐక్య పోరాటాల ద్వారానే తిప్పి కొట్టగలం అన్నారు.

# టీఅమ్ స్పిరిట్‌తోనే అవార్డె సాధించా

సీఎస్, డీజీపీ, సెక్రటరీలు, హెచ్వోడీలకు ఆత్మీయ విందు సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ శాఖల్లో చక్కటి పనితీరు కనబరచిన జిల్లా, మండల స్థాయి ఉద్యోగులనూ విందుకు సీఎం ఆహ్వానించారు. 'డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్' అనే పేరుతో సీఎం ఆత్మీయ విందు ఇచ్చారు. డిన్నర్ కంటే ముందు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సమావేశం ప్రారంభం కాగానే చప్పట్లతో సీఎం చంద్రబాబుకు మంత్రులు, అధికారులు, ఉద్యోగులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా మంత్రి పయ్యావుల కేశవ్ వ్యవహరించారు. ఈ విందుకు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర విభజన, వైసీపీ హయాంలో జరిగిన పరిణామాలను ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సీఎం చంద్రబాబు డీఎన్ఏలోనే సంస్కరణలు ఉన్నాయని పయ్యావుల వ్యాఖ్యానించారు. విద్యుత్, ఓపెన్ స్కై పాలసీ, టెలికాం రంగం, ఐటీ, డ్రిప్ ఇరిగేషన్, పీపీపీ వంటి రంగాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడే సంస్కరణలు తీసుకువచ్చారని పయ్యావుల ప్రస్తావించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, చేరుకోవాల్సిన లక్ష్యాలు, అనుసరించాల్సిన వ్యూహాలు, విధానాలపై ఈ సమావేశంలో సీఎం చర్చించారు. డిన్నర్ విత్ రియల్ విన్నర్స్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరును మంత్రి నారా లోకేశ్ వివరించారు. ప్రభుత్వంలో ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత దాన్ని అమలు చేసేందుకు మంత్రులు, అధికారుల వెంటపడి టాస్క్ పూర్తి చేయించే బాధ్యతలను సీఎం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. పరిపాలనలోనూ, రాజకీయాల్లోనూ ఎలాంటి ఇగోలకు పోకుండా పనిచేసే వ్యక్తి చంద్రబాబు అని వ్యాఖ్యానించారు. పెట్టుబడులను తీసుకువచ్చే విషయంలో, పారిశ్రామిక వేత్తలను కలిసే విషయంలో ఇగోలను పక్కన పెట్టి టీమ్ స్ఫూర్తితో పని చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు చాలా సందర్భాల్లో 1995-1999 పాలన గురించి చెబుతారని... ఇకపై 2024-29 పాలన గురించి చెప్పుకునేలా తాము పనిచేస్తామని పేర్కొన్నారు. మంత్రులు, అధికారులు ఒక టీంగా పనిచేసి లక్ష్యాలను సాధించేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. లక్ష్యాన్ని చేరుకున్న ప్రతీసారి మంత్రులకు సీఎం మరో కొత్త లక్ష్యాన్ని నిర్దేశిస్తారని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. రీసెర్చ్ సెంటర్లుగా యూనివర్సిటీలు పనిచేస్తాయని మంత్రి లోకేశ్ వివరించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కోర్సులు తీసుకువస్తామని తెలిపారు. టెక్నాలజీ కాంపిటెన్సీ వచ్చేలా విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర యువతకు అంతర్జాతీయస్థాయిలో అత్యుత్తమ నైపుణ్యాలు నేర్పిస్తామని వెల్లడించారు. ఉద్యోగాల కల్పనపై సమీకృత పోర్టల్ ద్వారా సమాచారం అందజేస్తామని అన్నారు. పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పాఠ్యాంశాలు తీసుకువస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం...

పదిహేడు మంది మృతి చెందారు. స్థానికులు జల్‌జలాలో జరిగే వైశాఖ పౌర్ణమి వేడుకలకు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వర్షం కారణంగా బురద ఏర్పడి వాహనం జారిపడిందని పోలీసులు తెలిపారు. ప్రతికూల వాతావరణంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అన్నారు. ఘటన సమయంలో వాహనంలో ఎంతమంది ఉన్నారనే విషయం తెలియాల్సి ఉంది.

# కూటమిని కూల్చేదాకా నిద్రపోను

ఈ సందర్భంగా ఆయన కూటమి తీరుపై మండిపడ్డారు. తొలుత గండి వీరాంజనేయ దేవస్థానానికి వెళ్లిన అంబటి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇడుపులపాయలోని వైఎస్సార్‌ఘాట్‌ను సందర్శించి మహానేత రాజశేఖర్‌రెడ్డికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలోనే కూలుస్తామని ఆయన ప్రతిజ్ఞ చేశారు. వైఎస్ జగన్‌ను మళ్లీ అధికారంలోకి తెచ్చే వరకూ అలుపెరగని పోరాటం చేస్తామని.. ఈ పోరాటంలో ఎన్ని కుట్రలు, దాడులు, కేసులు, జైళ్లు ఎదురైనా ధైర్యంగా పోరాడతామని.. వైఎస్సార్ సాక్షిగా ఇదే నా ప్రతిజ్ఞ అని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అంబటి రాంబాబుపై అక్రమ కేసు బనాయించింది కూటమి ప్రభుత్వం. ఈ వ్యవహారంలో అంబటి తన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకుని క్షమాపణలు కూడా చెప్పారు. అయినా కూడా వినకుండా టీడీపీ గూండాలు ఆయన ఇల్లు, ఆఫీస్‌పై దాడి చేసి విధ్వంసం సృష్టించాయి. ఈ కేసులో ఎవరినీ అరెస్ట్ చేయకపోగా.. టీడీపీ నేతల ఫిర్యాదు నేపథ్యంతో అంబటిపైనే కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. రెండువారాల పాటు రాజమండ్రి జైల్లో ఉన్న ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. అప్పటి నుంచి దాడి చేసిన వాళ్లపై, కస్టడీలో తనను టార్చర్ చేసిన పోలీసు అధికారులపై చర్యలు కోరుతూ ధర్మ పోరాటం చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ కేసుల విచారణలో భాగంగా.. వేంపల్లి, పులివెందుల పోలీస్ స్టేషన్లలో విచారణకు అంబటి హాజరయ్యారు.

# పెట్టుబడుల హబ్‌గా ఎపి

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తిస్థాయిలో ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయిలో సహాయ, సహకారాలు అందిస్తామని ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే అనేక సంస్థలు ముందుకు వచ్చాయని అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే పెట్టుబడుల హబ్‌గా నిలుస్తోందని పేర్కొన్నారు. సుస్థిరమైన, నమ్మకమైన, బలమైన కూటమి పాలనపై విశ్వాసంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. శుక్రవారం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో టైటాన్ డిఫెన్స్ గ్రూప్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. సచివాలయంలోని ఆర్ అండ్ బీ, ఐ అండ్ ఐ శాఖ కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా టైటాన్ డిఫెన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ గ్రూప్ చైర్మన్, సీఈఓ కె. గిరికుమార్, సంస్థ ప్రతినిధులు కలిశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న టైటాన్ కంపెనీ నిర్వాహకులు ఆసక్తి చూపించారు. ప్రస్తుతం ఏపీలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని టైటాన్ సంస్థ ప్రతినిధులకు మంత్రి వివరించారు. కర్నూలు ఎయిర్ పోర్టులో ఎమ్మార్వో, సిమ్యులేషన్ సెంటర్ల ఏర్పాటుకు ఈ సంస్థ ఆసక్తి చూపుతోంది. అలాగే, నంద్యాల జిల్లాలో డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ స్థాపనకు సంస్థ ప్రతినిధులు ఉత్సాహం చూపించారు. తమ సంస్థకు ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్, మైనింగ్, ట్రేడింగ్ వంటి బహుళ రంగాల్లో ఉన్న అనుభవాన్ని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఉత్పత్తి శ్రేణితో పాటు శిక్షణ, పరీక్ష, ధ్రువీకరణ, ఉన్నతీకరణ, ఆధునికీకరణ, నిర్వహణకు కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో తమకు అనుభవం ఉందని టైటాన్ గ్రూప్ నిర్వాహకులు తెలిపారు.

# మోదీ పర్యటన ఎఫెక్ట్..

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే వార్షిక 'మహానాడు' వేదికపై గందరగోళం నెలకొంది. ఈసారి పసుపు పండుగను శ్రీకాకుళం జిల్లాలో ఘనంగా జరపాలని పార్టీ అధిష్ఠానం మొదట నిర్ణయించింది. మే 27, 28, 29 తేదీల్లో సిక్కోలు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు కూడా ప్రారంభమయ్యాయి. అయితే, తాజా పరిణామాల నేపథ్యంలో వేదికను శ్రీకాకుళం నుంచి నెల్లూరుకు మార్చే అవకాశం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనే ఈ మార్పుకు కారణమని తెలుస్తోంది.జూన్ నెలలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు ప్రధాని మోదీ ఉత్తరాంధ్రలో పర్యటించే అవకాశం ఉంది. ఈ పర్యటన సందర్భంగా ఆయన మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా పాల్గొనవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రధాని పర్యటన ఖరారైతే భద్రతా ఏర్పాట్లు, అధికార యంత్రాంగం సన్నద్ధత వంటి అంశాల దృష్ట్యా అదే సమయంలో శ్రీకాకుళంలో భారీ ఎత్తున మహానాడు నిర్వహించడం ఇబ్బందికరంగా మారుతుందని టీడీపీ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఒకే ప్రాంతంలో రెండు పెద్ద కార్యక్రమాలు జరగడం వల్ల ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, మహానాడు వేదిక మార్పుపై పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయ వేదికగా నెల్లూరు జిల్లాను టీడీపీ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. నెల్లూరులో మహానాడు నిర్వహణకు అనువైన ప్రదేశాలు, రవాణా సౌకర్యాలు, వసతి, స్థానిక నేతల సమన్వయం వంటి అంశాలపై ఆరా తీస్తున్నట్లు చెబుతున్నారు. ఒకవేళ వేదికను ఉత్తరాంధ్ర నుంచి కోస్తాలోని నెల్లూరుకు మారిస్తే, శ్రీకాకుళం నేతలు, కార్యకర్తలు ఎలా స్పందిస్తారనే అంశంపై కూడా చర్చ జరుగుతోంది. గతేడాది టీడీపీ మహానాడును కడపలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రీకాకుళం నుంచి నెల్లూరుకు వేదిక మార్పు అంశం పరిశీలన దశలోనే ఉందని, దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబు త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటారని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు. మొత్తం మీద టీడీపీ మహానాడు వేదికపై నెలకొన్న ఈ ఉత్కంఠకు పార్టీ అధికారిక ప్రకటనతోనే తెరపడే అవకాశం ఉంది.

# హైదరాబాద్, బెంగళూరు నుండి వెళ్లే హజ్ యాత్రికులకు పకడ్బందీగా ఏర్పాట్లు

### అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

### హజ్ యాత్రికులకు ఏర్పాట్లపై సచివాలయంలో సమీక్షలి

### ఆయా రాష్ట్రాల అధికారులతో సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ ఆదేశం



**అమరావతి .ఏప్రిల్ 30. నంది పత్రిక:** హజ్-2026 యాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన హజ్ యాత్రికులకు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు, వసతులు కల్పించాలని రాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.మే 4 వ తేదీ నుండి హజ్ యాత్రకు హైదరాబాద్ , బెంగళూరు నుండి బయలుదేరే యాత్రికులకు ఏర్పాట్ల కల్పనపై అధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు.గురువారం సచివాలయం లోని మూడవ బ్లాక్ లో సమావేశం మందిరంలో సమీక్ష జరిగింది. మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షతన జరిగిన సమీక్షలో రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఎ షరీఫ్, మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, సభ్యులు, సీఈఓ గౌస్ పీర్ తో పాటు సంబంధిత పర్యవేక్షణ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఏపీ నుంచి ప్రస్తుత ఏడాది దాదాపు 2000 మంది యాత్రికులు హజ్ యాత్రకు వెళ్ళనున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఇందులో ఏప్రిల్ 18, 19 తేదీలలో రెండు విడతలుగా విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి 333 మంది యాత్రికులు తరలి వెళ్లిన విషయం ను మంత్రి గుర్తు చేశారు. మిగతా యాత్రికులు హజ్ యాత్రకు వెళ్ళేందుకు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాలను ఎంచుకోవడం జరిగిందన్నారు. మే 4 నుంచి 21 తేదీల మధ్యలో దశలవారీగా హజ్ కు..హైదరాబాద్ నుండి 1202 మంది యాత్రికులు, బెంగళూరు నుండి 447 మంది యాత్రికులు మే 4 వ తేదీ నుండి 21 తేదీ మధ్యలో దశలవారీగా హజ్ యాత్రకు బయలుదేరడం జరుగుతుందని, వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో అవసరమైన అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుందని మంత్రి ఫరూక్ వెల్లడించారు.ఇతర రాష్ట్రాలలోని విమానాశ్రయాల ద్వారా హజ్ కి వెళ్లే యాత్రికులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, తగిన ఏర్పాట్లు, వసతి, వైద్య సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ కు మంత్రి ఫరూక్ సూచించారు. హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాలను ఉపయోగించే ఆంధ్రప్రదేశ్ యాత్రికుల కోసం అవసరమైన ఏర్పాట్లలో భాగంగా నోడల్ అధికారులను నియమించడం, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులైన యాత్రికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సహాయ సేవల ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని సమీక్షలో నిర్ణయించారు. ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద యాత్రికులకు భద్రమైన, పరిశుభ్రమైన వసతి ఏర్పాట్లును ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం, హజ్ కమిటిల సమన్వయం తో ముందుకు సాగాలని అధికార యంత్రాంగానికి మంత్రి ఫరూక్ దిశా నిర్దేశం చేశారు. మంచి వసతి, నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజన వసతి, శుద్ధజల తాగునీటి సదుపాయాలు, సేవలందించే సంస్థలను ఎంపిక చేయడం, వాటిపై పర్యవేక్షణ విధానం అమలు చేయడం, విమానాశ్రయ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అంశాలుపై ఆయా రాష్ట్రాల పర్యవేక్షణ బృందాలతో సమన్వయంతో పని చేయాలన్నారు.చెక్-ఇన్, బోర్డింగ్ ప్రక్రియలను సులభతరం చేయడం, సహాయ కేంద్రాలు, క్షేత్రస్థాయిలో సహాయక సిబ్బంది నియామకం, విమానాల రాకపోకల వివరాలు, లగేజి నిబంధనలపై ఎప్పటికప్పుడు హజ్ యాత్రికులకు సమాచారం అందించడం, డాక్యుమెంట్ల ధృవీకరణ, తక్షణ సమస్యల పరిష్కారానికి సహాయ కేంద్రాల ఏర్పాటు, భద్రతా సిబ్బంది నియామకం, గుర్తింపు ధృవీకరణ, రద్దీ నివారణ చర్యలు, రోజువారీ సమీక్షలు, ఫిర్యాదు కౌంటర్ల ఏర్పాటు వంటి అంశాలు పై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని యాత్రికులు అందరూ తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ హజ్ యాత్రికులకు విజ్ఞప్తి చేశారు.

## ఆళ్లగడ్డ డిపో కార్మికులకు స్టేట్ బ్యాంక్ తీపి కబురు...

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 30 నంది పత్రిక**

ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులకు ప్రీమియం రాయితీతో కూడిన ఆరోగ్య బీమా పథకాలను స్టేట్ బ్యాంకు ద్వారా అందిస్తున్నట్లు ఆ బ్యాంకు జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను కలిగి ఉండాలని అనుకోని అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు క్యాష్ లెస్ వైద్యాన్ని పొందవచ్చని మేనేజర్ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ సుబ్రమణ్యం , సిబ్బంది పాల్గొన్నారు



# పాత్రికేయ కుటుంబంలో ఆణిముత్యం.

## పదవతరగతిలో 591 మార్కులు సాధించిన బి. యశస్విని.



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 30 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు అర్ కే న్యూస్ ,అక్షరం,సాక్ష్యం ఎడిటర్ బి.శివరామ కృష్ణ కూతురు బి యశస్విని గురువారం వెలువడిన పదవతరగతి ఫలితాల్లో 600 మార్కులకు 591 సాధించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఎన్ని కష్టాలు పడి తనలా కాకుండా పిల్లలకు మంచి భవిషత్తు ఉండాలని చిన్నప్పటి నుంచి వారికి చదువు పై మక్కువ కలిగించే విధంగా చేసేవాడిని అన్నారు.నా కూతురు చిన్న తనం నుంచే మంచి చదువు చదువుకుంటే ఉన్నత స్థాయికి వెళ్లవచ్చని ఎన్నో కార్యక్రమాల్లో చూసి ఇష్టపడి చదివి అనుకున్న మార్కులు సాధించిందన్నారు.ప్రధానంగా గెలివి పాఠశాలలో యాజమాన్యం,ఉపాధ్యులు మంచి సహకారం అందించడంతో ఈ విజయం సాధించిందన్నారు.మా తల్లిదండ్రుల సహకారం,పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయుల సహకారంతో మంచి మార్కులు సాధించానని విద్యార్థిని బి.యశస్విని పేర్కొన్నారు.అందరికీ పేరు,పేరు న ధన్యవాదాలు తెలిపారు.

# నంది ఫైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో సమ్మర్ కోచింగ్ క్యాంప్



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 30 . (నంది పత్రిక ):**నంద్యాలలోని నంది ఫైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో వేసవి సెలవుల సందర్భంగా పిల్లల కోసం ప్రత్యేకమైన సమ్మర్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్ నిర్వహించ బడుతోందని జిల్లా బ్యాడ్మింటన్ సంఘం నాయకులు వంశీదర్ కోచ్ నాగార్జున రెడ్డి తెలిపారు.మే 1, 2026 నుండి మే 30, 2026 వరకు జరుగును.ఈ కోచింగ్ శిబిరం ఉమ్మడి కర్నూలు జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో, నంది సంస్థల సహకారంతో నిర్వహించ బడుతోందని జిల్లా బ్యాడ్మింటన్ సంఘం నాయకులు వంశీదర్ తెలిపారు.ఈ శిబిరంలో ఇప్పటికే అనేకమంది పిల్లలు పాల్గొని, నైపుణ్యం కలిగిన కోచింగ్ సిబ్బంది చేత శిక్షణ పొందుతున్నారు.గత 24 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ క్యాంప్‌ను ఈ సంవత్సరం కూడా నంద్యాల పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.త్వరపడండి! పరిమిత అడ్మిషన్లు మాత్రమే ఉన్నాయి.సంప్రదించవలసిన వివరాలు:కోచ్ నాగార్జున రెడ్డి 8985809434.

# పది ఫలితాలను ప్రకటించిన విద్యాశాఖ

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 30:** పదవ తరగతికి సంబంధించిన పరీక్షా ఫలితాలను బండి ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారులు గురువారం ప్రకటించారు. బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాల ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. 89 మంది పరీక్షలు రాస్తే 80శాతం ఉత్తీర్ణత కాగా 89.9 ఉత్తీర్ణత సాధించింది. రెండవ స్థానంలో ఈర్ణ పాడు ఉన్నత పాఠశాల నిలిచింది. 46 మంది పరీక్షలు రాస్తే 37 మంది ఉత్తీర్ణత కాగా 80.4 ఉత్తీర్ణత లభించింది. బండి ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో 84 మంది పరీక్షలు రాస్తే 52 మంది ఉత్తీర్ణత కాగా 61.9 ఉత్తీర్ణత లభించింది. కస్తూరిబా పాఠశాలలో 37 మందికి గాను 23 మంది పాసవగా 62.2% లభించింది. లింగాపురంలో 21 మంది విద్యార్థులకు గాను 16 మంది పాసవగా 76.2% లభించింది. సింగవరం పాఠశాలలో 15 మందికి గాను 11 మంది పాసవగా 73.3 ఉత్తీర్ణత లభించింది. సంత జుటూరు ఉన్నత పాఠశాలలో 37 మందికి గాను 28 మంది విద్యార్థిని విద్యార్థులు పాసవ్వగా 75.7% లభించింది.

**ఎర్రగుంట్లలో పడిపోయిన ఉత్తీర్ణత శాతం** : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతికి సంబంధించిన ఫలితాలు దారుణంగా పడిపోయాయి. పాఠశాలలో 22 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాస్తే పదిమంది మాత్రమే పాసయ్యారు. ఇక్కడ కేవలం 45.5 ఉత్తీర్ణత శాతం లభించింది. ఈ పాఠశాలలో అతి తక్కువగా ఫలితాలు రావడంతో ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి సంబంధిత అధికారులను సంజాయిషీ కోరే అవకాశముంది.

# ఫలితాలలో దూసుకొని పోతున్న ఆదర్శ పాఠశాల





**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 30:** బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాల ఉత్తమ ఫలితాలను సాధించడంలో ముందంజలో ఉంది. ఇటీవల వెలువడిన ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాలలో విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపరిచారు. రాష్ట్రంలోని 163 ఆదర్శ పాఠశాలలో బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో చదువుతున్న మదులోహిత రాష్ట్రంలోనే టాపరుగా 588 మార్కులను సాధించి ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధుల చేత ప్రశంసలు అందుకుంది. గురువారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలోను ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచింది. దాసరి త్రివేణి అనే విద్యార్థిని 583 మార్కులు సాధించి ఆదర్శ పాఠశాలకు పేరు ప్రతిష్టలను సంపాదించింది. ఇదే పాఠశాలలో షేక్ ఖలీమ్ అనే విద్యార్థి 563 మార్కులతోను, రాధా అనే విద్యార్థిని 562 మార్కులను సాధించింది. 21 విద్యార్థిని విద్యార్థులు 500కు పైగా మార్పులు సాధించగా, 29 మంది విద్యార్థిని విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారు. మొత్తం 89 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తే అందులో 80 మంది పాసవ్వగా 90 శాతం సాధించి ఆదర్శ పాఠశాల మండలంలోని ప్రథమంగా నిలిచింది. ఈర్నపాడు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సమీర్ అనే విద్యార్థి 582 మార్కులు సాధించారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి ఉపాధ్యాయ సిబ్బంది సమీర్ ను అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి లు అభినందనలు తెలియజేశారు.

## 'అమ్మఒడి' తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. దత్తత తీసుకోవాలనుకునే వారు అధికారికంగా ఐసీడీఎస్ (×జఱూ)ను మాత్రమే సంప్రదించాలని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో శిశువులకు పాలు పట్టే సమయంలో తల్లులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, కాచిగూడ బస్ టెర్మినల్‌లో 'అమ్మఒడి' తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని సీతక్క ప్రారంభించారు.

# పాఠశాలల పునఃప్రారంభం లోపే స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్వహణలోకి రావాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 30 :నంది పత్రిక** జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటవుతున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులను పాఠశాలల పునఃప్రారంభం లోపు నిర్వహణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ భవన నిర్మాణాల పురోగతిపై.. సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలై.. జాతీయ స్థాయిలో అత్యుత్తమ పురస్కారంతో పాటు, ఇతర రాష్ట్రాలకు కూడా స్ఫూర్తినిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్మాణాలను జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలో పలుచోట్ల స్మార్ట్ కిచెన్ లద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి జిల్లాలో నిర్మాణంలో ఉన్న అన్ని స్మార్ట్ కిచెన్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులు ఆయా మండలాల్లో వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. ఇందులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. స్మార్ట్ కిచెన్ లో ఏర్పాటు చేసే.. పరికరాల కోసం టెండర్, కొనుగోలు, ఆయా పాఠశాలలకు ఫుడ్ ట్రాన్స్‌పోర్టేషన్ కు అవసరమైన వాహనాలు మొదలైన అంశాలపై సమీక్షించారు. నిర్మాణం, పరికరాల ఏర్పాటు తదితర అన్ని పనులను జూన్ 1వ తేదీలోపు పూర్తి చేసి కిచెన్ షెడ్స్ ను నిర్వహణలోకి తీసుకురావాలన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడా కూడా జాప్యం జరగకూడదని హెచ్చరించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను పాఠశాలల్లో వంద శాతం మంది విద్యార్థులు సద్వినియోగం. చేసుకునేలా సంతృప్తికరంగా నిర్వహణ జరగాలన్నారు. మండల గ్రామీణ స్థాయిలో మదర్స్ కమిటీలను కూడా ఏర్పాటు చేసి.. వారిని కూడా భాగస్వామ్యం చేయాల్సి వుందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా స్మార్ట్ ఫార్మింగ్ ఏర్పాటుకు ఆయా మండలాల్లో సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కిచెన్ గార్డెన్స్, కూరగాయల తోటల పెంపకం, కొనుగోలు సంబందిత అంశాలపై ఎపి సీఎన్ఎఫ్, డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో కేఎంసీ కమిషనర్ రాకేష్ చంద్రం, సిపిఓ హాజరతయ్య, స్మార్ట్ కిచెన్ల పర్యవేక్షకులు జోయల్ విజయకుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, పీఆర్ ఎస్ఈ మద్దన్న, నేచురల్ ఫార్మింగ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, హౌసింగ్ పీడి రాజరత్నం, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాసులు, డిఏవో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, ఎల్డిఎం జనార్దనం, నెడ్ క్యాప్ జిల్లా మెనేజర్ ఎల్లారెడ్డి, విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు, కాంట్రాక్టు ఏజెన్సీ, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, ఆకాంక్ష జిల్లా ప్రోగ్రామ్ యాంగ్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో 90 శాతం ఉత్తీర్ణత



**మర్రిపాడు ఏప్రిల్ 30నంది పత్రిక :** పదవ తరగతి ఫలితాలలో మర్రిపాడు మండల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.మండల స్థాయి లో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారులు తిరుపతయ్య, ధనలక్ష్మి తెలియజేశారు.నందవరం ఆదర్శ పాఠశాలకు చెందిన పి.గోవర్ధన్ గతంలో ఎన్నడూ లేని విధంగా 593 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించి చరిత్ర సృష్టించాడు. నందవరం ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.వైష్ణవి 588 మార్కులతో మండల ద్వితీయ స్థానం సాధించింది.మర్రిపాడు కేజీబీవీ విద్యార్థిని టి.మస్తానమ్మ మరియు నందవరం ఆదర్శ పాఠశాల చెందిన పి.వసిహ,జి.వసుధ 584 మార్కులతో మండల తృతీయ స్థానం సాధించారు.కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నందు 40 మంది కి గాను 40 మంది ఉత్తీర్ణత సాధించి నూటికి నూరు శాతం ఫలితాలతో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు.నందవరం ఉన్నత పాఠశాల నందు 32 మంది గాను 31 మంది,నందవరం మోడల్ స్కూల్ నందు 80 మందికి గాను 75 మంది, టి.ఎన్.పేట ఉన్నత పాఠశాల నందు 34 మందికి గాను 31 మంది, పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల నందు 30 మందికి గాను 27 మంది,కదిరి నాయుడుపల్లి ఉన్నత పాఠశాల నందు 9 మందికి గాను 8 మంది,పొంగూరు ఉన్నత పాఠశాల నందు 9మందికి గాను 8 మంది,మర్రిపాడు ఉన్నత పాఠశాల నందు 30 మందికి గాను 25 మంది,బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల నందు 22 మందికి గాను 18 మంది,చుంచులూరు ఉన్నత పాఠశాల నందు 17 మంది కి గాను 14 మంది,కంప సముద్రం ఉన్నత పాఠశాల నందు 12 మందికి గాను 9 మంది,చిలకపాడు ఉన్నత పాఠశాల నందు 14 మందికి గాను 10 మంది ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ మర్రిపాడు మండలం మెరుగైన ఫలితాలు సాధించడం ఆనందదాయకమని, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.ఉత్తీర్ణులైన విద్యార్థులకు,ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తూ,ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉన్నత విద్యలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.అలాగే ఆశించిన ఫలితాలు సాధించలేని విద్యార్థులు నిరుత్సాహపడకుండా మళ్లీ ప్రయత్నించి ముందుకు సాగాలని సూచించారు.

# బీసీ గురుకుల అల్లాదుర్గ్ ఐనోల్ పదిలో వందశాతం ఉత్తీర్ణత

## అభినందనలు తెలిపిన ఆర్సిఓ రాజేశం ప్రిన్సిపాల్ బొళ్ళ స్రవంతి



డి. చరణ్ ఎమ్. మని కృష్ణ ప్రిన్సిపాల్ స్రవంతి

**పఠాన్ చెరు,సంగారెడ్డి,ఏప్రిల్ 30,** పటాన్ చెరు మండలం చిన్న కంచర్ల గ్రామంలో గల బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల, విద్యార్థులు మరోసారి పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని అల్లాదుర్గ్, ఐనోల్ గురుకుల ప్రిన్సిపాల్ బొళ్ళ స్రవంతి తెలిపారు. 2025-2026 వార్షిక ఫలితాలలో అల్లాదుర్గ్, ఐనోల్, పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాదించారు.అల్లాదుర్గ్ పాఠశాల నుండి మొదటి ర్యాంకు విద్యార్థి డి.చరణ్ 567, ఐనోల్ పాఠశాల నుండి విద్యార్థి ఎమ్. మనికృష్ణ, 567, రెండవ ర్యాంకు వై. జయ వరుణ్ రెడ్డి, 555 మూడవ ర్యాంకు విద్యార్థి ఆర్. మనోజ్ 551 విద్యార్థులు భాను ప్రసాద్, 548 వై. జయ కిరణ్ రెడ్డి, 548 మార్కులు సాదించారు అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బొళ్ళ స్రవంతి మాట్లాడుతూ.. పలువురు అత్యధిక మార్కులతో తమ ప్రతిభను చాటారని ఏడాదంతా శ్రమించి ప్రణాళికతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరారని అన్నారు. విద్యార్థుల వారి తల్లిదండ్రులు,అధ్యాపక బృందం, పాఠశాలలో ప్రతి సిబ్బంది. అందరి కృషి ఫలితంగానే తమ పాఠశాల విద్యార్థులు వందకు వందశాతం సాధించారన్నారు. ప్రభుత్వం ఏ లక్ష్యంతోనైతె గురుకుల లు స్థాపించారో ఆ లక్ష్యాన్ని విద్యార్థులు చేదించడం తమకు ఆనందంగా ఉందని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందన్ని , విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హంతకుడిని శిక్షించాలంటూ జర్నలిస్టుల నిరసన



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 30:** చిత్తూరు జిల్లా వీకోట మండలంలో ఆంధ్రజ్యోతి విలేకరిగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి, హత్యను నిరసిస్తూ బండి ఆత్మకూరు మండలం వర్కింగ్ జర్నలిస్టులు గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను గురించి జగన్మోహన్ రెడ్డి వెలికి తీసిన కారణంగా ఆయనను అతి కిరాతకంగా చంపడం దారుణమని పేర్కొన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తే చంపివేస్తారా? అంటూ జర్నలిస్టులు ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిని దారుణంగా హత్య చేసిన హంతకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అనంతరం మండల జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి కొండయ్య, ప్రజాశక్తి రంగస్వామి, ఏపీ టుడే ఆంజనేయులు, ఆంధ్రప్రభ షౌకత్ అలీ, సాక్షి గిరి, తోపాటు రామరాజు, శ్రీనివాసులు వెంకటసుబ్బయ్య తదితరులు మండల మేజిస్ట్రేట్, తాసిల్దార్ అయిన పద్మావతమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు.

# మెడికల్ మాఫియాను అరికట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

## -జిల్లా కార్యదర్శి జి నాగరాముడు

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 30 . (నంది పత్రిక ):**జిల్లాలో జరుగుతున్న మెడికల్ మాఫియా అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కి (డిఎం అండ్ హెచ్ఓ) వినతి పత్రం అందజేయడం జరిగింది.అనుమతులు లేని మెడికల్ షాపులను సీజ్ చేయాలని అన్నారు .ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో అక్రమ మెడికల్ బిల్లులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి.ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి జి నాగరాముడు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవలి కాలంలో ప్రైవేట్ హాస్పిటల్స్ మరియు కొంతమంది మెడికల్ స్టోర్లు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ, ధనార్జనే లక్ష్యంగా పనిచేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పెరుగుతున్న ఈ ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజారోగ్యాన్ని సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి దోపిడీకి పాల్పడుతున్నాయి.పేద మరియు మధ్యతరగతి కుటుంబాల బలహీనతను ఆసరాగా చేసుకొని, అవసరానికి





మించిన బిల్లులు వేయడం, అవసరం లేని పరీక్షలు మరియు చికిత్సలు చేయించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తున్నారు.ఇక మరోవైపు, జిల్లాలో కొంతమంది మెడికల్ స్టోర్లు చట్టాలను పక్కనబెట్టి ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందుల విక్రయం, అనుమతి లేని అబార్షన్ మాత్రల రహస్య అమ్మకాలు, లైసెన్స్ లేకుండా మెడికల్ షాపుల నిర్వహణ వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు.ఈ పరిస్థితి సాధారణ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కాబట్టి తక్షణమే ఈ సమస్యలపై డిఎం అండ్ హెచ్ఓ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా మెడికల్ స్టోర్లు, ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో విచారణ చేపట్టి కేసులు నమోదు చేయాలి.ఈ విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి గారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి, తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య, వారిని కోరడం జరిగింది.ప్రజారోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ మరియు సంబంధిత అధికారుల ప్రాథమిక బాధ్యత. కాబట్టి వెంటనే చర్యలు తీసుకుని ఈ అక్రమాలను అరికట్టాలని ఏఐవైఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మౌలాలి, నాగరాజు, శ్రీకాంత్తదితరులు పాల్గొన్నారు.

# ఐప్యాక్ సహ వ్యవస్థాపకుడు వినేశ్ కు బెయిల్

రాజకీయ, ఎన్నికల వ్యూహాల సంస్థ ఐ-ప్యాక్ సహ వ్యవస్థాపకుడు వినేశ్ చందల్‌కు ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో ఊరట లభించింది. పశ్చిమ బెంగాల్‌లో సంచలనం సృష్టించిన బొగ్గు కుంభకోణం కేసులో తలెత్తిన మనీలాండరింగ్ ఆరోపణల కేసులో ఆయనకు కోర్టు ఉపశమనాన్ని కల్పించింది. వినేశ్ చందల్‌కు అదనపు సెషన్స్ జడ్జి అమిత్ బన్సాల్ బెయిల్ మంజూరు చేశారు. విచారణలో ఆయన సహకరించారని ఈడీ పేర్కొనడంతో, బెయిల్ ఇచ్చేందుకు కోర్టు మొగ్గు చూపింది. వినేశ్ చందల్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. 2 లక్షల వ్యక్తిగత పూచీకత్తు, ష్యూరిటీ సమర్పించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని, సాక్ష్యాలను ధ్వంసం చేయరాదని, భవిష్యత్తులో జరిగే దర్యాప్తుకు పూర్తిగా సహకరించాలని కోర్టు షరతులు విధించింది. నేషనల్ లా ఇన్‌స్టిట్యూట్ యూనివర్శిటీ గ్రాడ్యుయేట్ అయిన వినేశ్ చందల్‌కు ఐ-ప్యాక్‌లో 33 శాతం వాటా ఉంది.

## ఉద్యోగ పదవి విరమణ చేసిన మలేరియ అధికారి నూకరాజు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు మెడికల్ కాలేజి లెక్చరర్ గ్యాలరీలో గురువారం ఉద్యోగ పదవి విరమణ చేసిన మలేరియ అధికారి నూకరాజు కి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖదికారి డాక్టర్.కామేశ్వర ప్రసాద్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ,41 సంవత్సరములకు పైగా సుధీర్ఘ సర్వీస్ చేయడము గొప్ప విషయమన్నారు,వివిధ విభాగాలలో బాధ్యతమైన విధులు నిర్వర్తించి వైద్య ఆరోగ్య శాఖకు యెనలేని సేవలందించిన అధికారుల మన్ననలు పొంది ఉద్యోగ పదవి విరమణపొందుతున్న నూకరాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసి ఉద్యోగ పదవి విరమణ పొందినవారు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, వారి జీవితం ఆయురోగ్యలతో ,సుఖసంతోశాలతో నిండాలని ఆకక్షించినారు ఉద్యోగ విరమణ చేషారు కుటుంబ సభ్యులను కార్యాలయంలో సిబ్బంది సమక్షంలో శాలువాలతో సత్కరించినారు, ఈ కార్యక్రమములో జిల్లా క్షయ నియంత్రణ అధికారి.డాక్టర్.భాస్కర్,వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్.ఉమా,అసంక్రమిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్,మహేశ్వరప్రసాద్,సంచార చికిత్స కార్యక్రమ అధికారి డాక్టర్.విశ్వేశ్వర రెడ్డి,న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్.మల్లికార్జున రెడ్డి,ప్రజారోగ్య అధికారి డాక్టర్.రఘు,డాక్టర్.రఘురామి రెడ్డి,అంధత్వ నివారణ అధికారి డాక్టర్. హిమబిందు, పరిపాలన అధికారి అరుణ వైద్యులు, క్షేత్ర స్థాయి సిబ్బంది ,మలేరియ కార్యాలయ సిబ్బంది మరియు మాస్ మీడియా సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

### పోలీసు, ఆర్టీసీ శాఖలు సహకరించాలి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. గురువారం స్థానిక వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీస్, ఏపీఎస్ఆర్టీసీ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం బస్‌స్టాప్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సక్రమమైన బస్‌స్టాప్ సౌకర్యాలు కల్పించేందుకు రవాణా శాఖ అధికారులు సహకారం అందించాలని కోరారు.అలాగే రెడ్ జోన్‌లలో వీధి వ్యాపారుల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నామని తెలిపారు. రహదారులపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రెడ్ జోన్‌లలో కఠిన చర్యలు తీసుకుని ట్రాఫిక్ సౌలభ్యాన్ని మెరుగుపరిచేందుకు పట్టణ ప్రణాళిక, మెప్మా అధికారులకు ట్రాఫిక్ పోలీసులు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ శాఖ, రవాణా శాఖ అధికారులు తమ పూర్తి సహకారం అందించి నగరపాలక సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని కమిషనర్ కోరారు. ప్రజల సౌకర్యం, నగర సౌందర్యం, రోడ్డు భద్రత కోసం అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.సమావేశంలో ఎస్‌ఈ రమణమూర్తి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హరి, ఇంచార్జి సిటీ ప్లానర్ వై. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానించిన ...

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.కర్నూలు డిటిసి ఎస్సై జి. మల్లికార్జున , ఆదోని పిసిఆర్ ఎస్సై కె.పి. ప్రహల్లాద, కర్నూలు ఒన్ టౌన్ పియస్ హెడ్ కానిస్టేబుల్ బి. రంగడు గురువారం పదవి వీరమణ పొందారు.ఈ సంధర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్ ను శాలువ, పూలమాలతో కర్నూలు ఎస్పీ గారు సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, ఆర్ ఐలు నారాయణ , జావేద్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి వీరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కళారాధన వేసవి శిక్షణ శిబిరం కోచ్ లతో సమీక్షా సమావేశం

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 30 . (నంది పత్రిక ):**కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఎ, నంద్యాల మహిళా వైద్యుల విభాగం,నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం 25 వ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి జూన్ 2 వ తేదీ వరకు "కళా సాధన -2026" పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ గురువారం స్థానిక కళారాధన కార్యాలయంలో శిక్షణ ఇచ్చే కోచ్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రావు ,డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ పూర్తి ఉచితంగా శిక్షణ ఇస్తున్నప్పటికీ, కోచ్ లు సమయపాలన పాటిస్తూ, నిబద్ధతతో పిల్లలకు లలిత కళలలో ఆసక్తి పెంచే విధంగా శిక్షణ శిబిరం కొనసాగాలని ఆకాంక్షించారు. కోచ్ లకు కళారాధన తరుపున గౌరవ పారితోషకం ప్రతి సంవత్సరం లాగానే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉదయం కోచ్ లకు అల్పాహారం నెలరోజుల పాటు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్య సంగీతంలో గిటార్,కీబోర్డ్,మిమిక్రీ,వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 32 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతాయని తెలిపారు.జూన్ రెండవ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు నంద్యాల ఐఎంఎ, నంద్యాల మహిళా వైద్య విభాగం, నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని, శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రం అందజేస్తామని తెలిపారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు విద్యార్థుల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు.సమీక్షా సమావేశంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శులు అన్నెం శ్రీనివాసరెడ్డి,రంగనాథ్, కోఆర్డినేటర్లు మజీద్ మున్నా, మధు,వెంకటేశ్వర్లు కోచ్ లు కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని,రజాక్,

సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర, శివకుమార్, సతీష్ ,మధు, రాజా ,ఆది, తరుణ్, సీతారాం, రాజ్ కుమార్, సత్యనారాయణ పాల్గొని శిబిరం విజయవంతానికి పలు సూచనలు చేశారు. శిక్షణ శిబిరంలో శిక్షణ పొందదలిచిన విద్యార్థులు మే 1వ తేదీ ఉదయం ఏడు గంటలకు నేరుగా శిబిరం నిర్వహించే స్థలానికి రావాలని కోరారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8142962974, 7989627760,6300715927.



## నేడే ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే

**కర్నూలు నంది పత్రిక బ్యూరో .....** 8 గంటల పని విధానాన్ని కోరుతూ 1886 మే 1వ తేదీన అమెరికా చికాగో నగరంలో కార్మికుల పెద్ద ఎత్తున ఉద్యమించి పోలీస్ కాల్పుల్లో అనేకమంది మరణించిన కార్మికుల రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండానే నేడు 140 ప్రపంచ కార్మిక ఐక్యత దినోత్సవం మే డే జిల్లా వ్యాప్తంగా నేడు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు తెలిపారు. గురువారం నాడు స్థానిక ఇంద్రజిత్ గుప్తా భవన్ నందు 140వ ప్రపంచ కార్మిక ఐక్యత దినోత్సవం మే డే ఏర్పాట్లపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా లెనిన్ బాబు మాట్లాడుతూ వందల సంవత్సరాలు కార్మికుల శ్రమ దోపిడీ చేస్తూ రోజుకి 24 గంటలు ఉంటే 18 నుంచి 20 గంటలు శ్రమ దోపిడీ చేసి తక్కువ వేతనాలతో కార్మికుల రక్తం తాగారని, 8 గంటల పని విధానం కావాలని అమెరికా చికాగో నగరంలో వేలాదిమంది ప్రదర్శన నిర్వహిస్తే యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరించి పోలీసులు ఏకపక్ష కాల్పులు నిర్వహించడంతో చాలామంది చనిపోవడం పోలీస్ కాల్పుల్లో తడిచిన జెండాను కార్మికులు తమ ఎర్రజెండగా పాటిస్తున్నారని యాజమాన్యాలు దిగివచ్చి ఎనిమిది గంటల పని విధానానికి ఒప్పుకోవడం జరిగిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మే ఒకటో తేదీన 14వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించడం పండగ వాతావరణం లో జరుగుతున్న నేపథ్యంలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకోవడం కార్మికులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని, పాత చట్టాలనే అమలు చేసి సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం నెలకి 26 వేల రూపాయలు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత సంక్షేమ పథకాలు, నూతన పర్సనల్ ఏర్పాటు కార్మికుల ఉద్యోగాలు ఉపాధి కల్పించే దశగా పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఏ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు జై చంద్రశేఖర్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ ఈశ్వర్, హోటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి టి రామాంజనేయులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నల్లన,




## బ్రెయిన్ డెడ్ వ్యక్తి నుంచి సేకరించిన ఎముకతో నూతన జీవితం

### మూర్ఛతో తరుచూ డిస్టోకేషన్, భుజం సమస్యకు శాశ్వత పరిష్కారం

### బెంగుళూరు బోన్ బ్యాంక్ నుంచి విశాఖకు తరలించిన ఎముక

### అలోగ్రాఫ్ట్ ద్వారా భుజం పునర్నిర్మాణం

### రాష్ట్రంలో తొలిసారిగా

### ఈ విధానం అమలు కిమ్స్

**విశాఖపట్నం నంది పత్రిక బ్యూరో....**బ్రెయిన్ డెడ్ వ్యక్తుల నుంచి సేకరించిన అవయవాలతో ప్రాణాలు నిలబెట్టే ఘటనలు సాధారణమే. అయితే అదే విధంగా సేకరించిన ఎముకను ఉపయోగించి ఒక వ్యక్తికి నూతన జీవితం అందించడం విశాఖపట్నంలో జరిగింది. కిమ్స్ హాస్పిటల్స్ సీతమ్మధార వైద్యులు బెంగుళూరులోని బోన్ బ్యాంక్ నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన ఎముకను అలోగ్రాఫ్ట్ విధానంలో ఉపయోగించి అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలను శస్రచికిత్స చేసిన కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ & ఆర్థోస్కోపిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ గొల్లంగి వెల్లడించారు.నగరానికి చెందిన 40 ఏళ్ల వ్యక్తి మూర్ఛ సమస్యతో బాధపడుతూ తరచూ పడిపోవడం వల్ల భుజం ఎముక తరచూ డిస్లోకేషన్ అవుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. గతంలో పలు శస్త్రచికిత్సలు చేయించుకున్నప్పటికీ సమస్య మళ్లీ మళ్లీ రావడంతో కిమ్స్ హాస్పిటల్స్ సీతమ్మధారకు వచ్చారు. ఇక్కడ చేసిన పరీక్షల్లో భుజంలోని రోటేటర్ కఫ్ కండరాలు తీవ్రంగా దెబ్బతినడంతో పాటు హ్యూమరల్ హెడ్‌లో పెద్ద లోపం ఉన్నట్లు గుర్తించాం. ఇందుకు సాధారణ ఆర్థోస్కోపిక్ చికిత్స సరిపోదని నిర్ధాయానికి వచ్చాం. ఈ నేపథ్యంలో శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం.



ముందుగా మూర్ఛను నియంత్రణ లోకి తెచ్చిన అనంతరం ఓపెన్ రోటేటర్ కఫ్ రిపేర్‌తో పాటు అలోగ్రాఫ్ట్ బోన్ గ్రాఫ్టింగ్ శస్త్రచికిత్స చేశాం. బెంగుళూరులోని బోన్ బ్యాంక్ నుంచి సేకరించిన ఎముకను మార్పిడి చేసి భుజ నిర్మాణాన్ని పునర్నిర్మించారు. అలోగ్రాఫ్ట్ అంటే వేరే వ్యక్తి శరీరం నుంచి సేకరించిన ఎముకను రోగి శరీరంలోకి మార్పిడి చేయాడాన్ని అలోగ్రాఫ్ట్ అంటారు. ఈ శస్త్రచికిత్స ద్వారా కండరాల గాయం మాత్రమే కాకుండా భుజం స్థిరత్వాన్ని కూడా పునరుద్ధరించగలిగామని, ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకుని తన రోజువారీ పనులు స్వయంగా చేసుకుంటున్నాడని డాక్టర్ శ్రీనివాస్ గొల్లంగి తెలిపారు.ఇలాంటి అలోగ్రాఫ్ట్ బోన్ గ్రాఫ్టింగ్ విధానం రాష్ట్రంలో తొలిసారిగా విజయవంతంగా అమలు చేయడం విశేషమన్నారు ఆయన.

## మెడికల్ మాఫియా ఆగడాలపై చర్యలు తీసుకోవాలని

## ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి సంతోష్ కుమార్

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ మాఫీయా వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా కర్నూల్ నగరంలోని డిఎం &హెచ్ ఓ (డి యం &హెచ్ ఓ ) కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఈ శ్రీరాములు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు జి సంతోష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో, ముఖ్యంగా జిల్లాల్లో మెడికల్ మాఫియా విస్తరిస్తున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ప్రజారోగ్యం అనే అత్యంత కీలక రంగాన్ని కొంతమంది లాభాపేక్షతో దోపిడీకి గురిచేయడం దురదృష్టకరమని అన్నారు.ప్రైవేట్ హాస్పిటల్స్ పుట్టగొడుగుల్లా పెరిగిపోతూ ప్రభుత్వ నిబంధనలు పక్కనబెట్టి పనిచేస్తున్నాయని విమర్శించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల బలహీనతను ఆసరాగా చేసుకుని అవసరం లేని పరీక్షలు, చికిత్సలు పేరుతో భారీ బిల్లులు వేస్తూ వారి ఆర్థిక స్థితిని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా, కొంతమంది మెడికల్ స్టోర్లు ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందుల విక్రయం, అనుమతి లేని అబార్షన్ మాత్రల రహస్య అమ్మకాలు, లైసెన్స్ లేకుండా షాపులు నిర్వహించడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇది యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే చర్యలని స్పష్టం చేశారు. అధికారులు వెంటనే స్పందించి.మెడికల్ షాపులు, ప్రైవేట్ హాస్పిటల్స్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూల్ నగరంలోని కార్పొరేట్ హాస్పిటల్స్ వైద్యం కోసం వచ్చిన రోగులకి అవసరం ఉన్నా లేకున్నా ఆపరేషన్ చేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారని కొన్ని హాస్పిటల్లో ఆపరేషన్లు వికటించి ప్రజల ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని, మృతుని కుటుంబ సభ్యులు తిరగబడితే రాజకీయ బలంతో డబ్బులు సెటిల్ చేసి వారి నోరు నొక్కుతున్నారని, నగరంలో ఉన్న ప్రతి హాస్పిటల్ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఉన్నప్పటికీ ఆరోగ్యశ్రీ కింద వచ్చే అమౌంట్ కాకుండానే ప్యాకేజీలు మాట్లాడుకుని ఆపరేషన్లు చేస్తున్నారని ఇలాంటి వాటిపైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ గా ప్రత్యక్ష దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ బిసన్న, రమేష్ హనుమేష్ జిల్లా నాయకులు జాఫర్ పటేల్, పెద్దయ్య, అల్తాఫ్, సురేష్ నగర అధ్యక్షులు నాగరాజు, నగర నాయకులు చంటి, శ్రీకాంతు, రవి, అశోకు, అఖిల్, భద్ర కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు



## నల్లమల క్షేత్రాల్లో ఘనంగా నరసింహ స్వామి జయంతి వేడుకలు





**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 30 (నంది పత్రిక):** రుద్రవరం మండల కేంద్రానికి సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన నరసింహ క్షేత్రాలు గురువారం జయంతి వేడుకలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మండల పరిధిలోని శ్రీ గుట్ట కుండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చకులు విశ్వనాథ్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్రనామ కుంకుమార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా, సమీపంలోని శ్రీ దొర్వి చెంచు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో కూడా నరసింహ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అటవీ ప్రాంతం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కబ్జా అవుతున్న ప్రభుత్వ బంజరు భూములను తక్షణమే రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలి.

**ప్రభుత్వ భూములు కాపాడి స్థానికంగా ఉన్న దళితులు**

**గిరిజనులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి**

**బి కే యం యు ఆధ్వర్యంలో అన్యక్రాంతమైన భూములలో పర్యటన.**



**బద్వేల్ ఏప్రిల్ 30నంది పత్రిక :** గోపవరం మండలం పి పి కుంట గ్రామ పొలంలో దళితవాడకు అనుకొని ఉన్న సర్వే నెంబరు 16 16, 1621,1605 ఉన్న ప్రభుత్వ భూములను కొంతమంది భూ బకాసురుడలు దర్జాగా కబ్జా చేసి కంచెలు వేసుకున్నప్పటికీ రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు గురువారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (దీఖవీఖ) ఆధ్వర్యంలో అన్యక్రాంతమైన ప్రభుత్వ బంజర భూమిని పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ ఏరియా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ... గోపవరం మండలంలో ప్రభుత్వ బంజరు భూములు అడ్డు అదుపు లేకుండా కబ్జా జరుగుతున్న రెవెన్యూ అధికారులు కల్లుండి కబోదిలా వ్యవహరిస్తున్నారని మండల రెవెన్యూ కార్యాలయం మొదలుకొని పి పి కుంట వరకు జాతీయ రహదారి దగ్గరలో ఇప్పటికే అనేక భూములను గత పాలకులు నేటి అధికార పార్టీ నేతలు ఇష్టారాజ్యంగా అన్యక్రాంతం చేస్తున్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత అధికారులు తీసుకోవడం లేదని దీని ఆసరా చేసుకున్న పి పి కుంట కేంద్రం వద్ద సర్వే నెంబర్ 1613,1614 ఒకరికి కేవలం రెండు ఎకరాల మాత్రమే పట్టా ఉండగా వారు మాత్రం వారి భూమి చుట్టూ వైపు ఉన్న ప్రభుత్వ భూమిని మొత్తం ఆక్రమించి ఇంటి స్థలాల పేరుతో అమ్ముకుంటున్న, ఆ ప్రభుత్వ భూమిలో చుట్టూ కంచెలు వేసి మోటర్లు తో పంటలు పండిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని కొంతమంది ఏకంగా పెద్ద పెద్ద భవనాలు కూడా నిర్మించుకున్నారని పేరుకు మాత్రమే హెచ్చరిక బోర్డులు పెట్టినప్పటికీ ఆక్రమణలు ఆగడం లేదని తక్షణమే ప్రభుత్వ భూమిని తమ భూమిగా భావించి ఎల్లపాటుగా అమ్ముకుంటున్న వారి పైన సివిల్ క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వ భూములకు హద్దులు వేసి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోకుంటే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ పోరాట నిర్వహించి అక్కడ స్థానికంగా ఉంటున్న ఎస్సీ ఎస్టీ కుటుంబాల వారికి ఆ భూమిని పంచి పెడతామని వారు హెచ్చరించారు ఈ పర్యటన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ ఏరియా ఇన్చార్జి పడిగ వెంకటరమణ మండల కార్యదర్శి ఖాదర్ భాష మండల అధ్యక్షులు పెంచలయ్య వెంకటయ్య పవన్ పాల్గొన్నారు

## "కలం పై కక్ష "


**జర్నలిస్టు హత్యపై మర్రిపాడు లో నిరసన...గళం.**

**రౌడీషీటర్ తమీమ్ పై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మీడియా ప్రతినిధులు.....**

**జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి...**

**జర్నలిస్టులపై దాడులు అరికట్టి, పత్రికా స్వేచ్ఛను కాపాడాలి.**



**మర్రిపాడు ఏప్రిల్ 30నంది పత్రిక :** చిత్తూరు జిల్లా వి. కోటలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ నెల్లూరు జిల్లా మర్రిపాడు ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు స్థానిక తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విలేకరిని హత్య చేసిన రౌడీషీటర్ తమీమ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని జర్నలిస్టులు కోరారు.జర్నలిస్టుల భద్రతపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.పత్రికా ప్రతినిధుల రక్షణకు సమగ్ర విధానాలు రూపొందించాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తూ అనునిత్యం సమస్యలపై శ్రమించే జర్నలిస్టులకు రక్షణ కరువైందని ఇందులో భాగంగానే ఆంధ్రజ్యోతి జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్య జరిగిందని ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని లేని పక్షంలో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని జర్నలిస్టులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గిత్తల రవి, వెంకటేశ్వర్లు, కన్నెమరకల రమణయ్య, వేణు, చిరంజీవి,ఇబ్రహీం, రియాజ్, ఖాదర్ వలి, రత్తయ్య, జాన్సన్, మేకల ప్రభాకర్ పాల్గొన్నారు.



# రైతు బజార్‌లో ఖచ్చితంగా ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలి

**మార్కెట్ యార్డుల్లో శానిటేషన్, ఇతర సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి**

**రైతు బజార్ లలో రైతులకే ప్రాధాన్యత**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**అన్ని రైతు బజార్‌లో ఖచ్చితంగా ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మార్కెట్ యార్డ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రైతు బజార్ లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై మార్కెటింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులన్నింటినీ శానిటేషన్ పరంగా, ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంలో మెరుగు పరచాలన్నారు. మార్కెట్ యార్డ్ లో ఎక్కడైనా మౌలిక, తదితర సమస్యలు ఉంటే వాటిని వెంటనే సరిదిద్దాలన్నారు. ప్రజలకు మేలు జరిగే విధంగా అధికారులు పని చేయాలన్నారు. ఏం చేస్తే రైతులకు మేలు జరుగుతుంది అనేది చూడాలన్నారు. మనం ఉన్నది కేవలం రైతులకు మేలు చేయడానికి మాత్రమే అన్నారు. టాయిలెట్ లు, ఆర్ ఓ వాటర్ ప్లాంట్ లు, సిసి కెమెరా లు అన్ని పని చేస్తుండాలన్నారు. రైతు బజార్లలో స్థలం కేవలం రైతులకు మాత్రమే ఉండాలన్నారు. హోల్ సేల్ లో కొనుగోలు చేసే దళారులకు ఎందుకు చోటు ఇస్తున్నారని కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారుల మీద అసహనం వ్యక్తం చేశారు. రైతు బజార్ లో కేవలం స్టాల్ రైతులకు మాత్రమే ఇవ్వాలని కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారులను ఆదేశించారు. అవసరం అయితే పోలీస్ అధికారుల సహాయం తీసుకోవాలని కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారులకు సూచించారు. రైతు బజార్లలో స్థలం చాలా తక్కువగా ఉందని, మంజూరైన విస్తరణ పనులకు సంబంధించిన పనులు ఏ దశలో ఉన్నాయని కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ కార్యదర్శి జయలక్ష్మి, కర్నూలు రైతు బజార్ అధికారిని కళ్యాణి, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు రైతు బజార్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది





**విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తమ చదువును మధ్యలో ఆపకుండా ఉన్నత విద్య వైపు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు. గురువారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విద్యార్థులను సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూడ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువును మధ్యలో వదలకుండా కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పటికే మీరు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమని, ముఖ్యంగా కర్నూలు జిల్లాలో నిరక్షరాస్యత, వలసలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల నుంచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఇంటర్మీడియట్ తరువాత డిగ్రీ, మాస్టర్స్ వరకు చదువును కొనసాగించాలని, ఆర్థిక లేదా ఆరోగ్య, ఎన్ని సమస్యలు వచ్చినా విద్యను ఆపకూడదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలని, మొబైల్ ఫోన్ను మంచి సమాచారాన్ని పొందడానికి ఉపయోగించుకోవాలని, దుర్వినియోగం చేయకుండా జాగ్రత్తపడాలని సూచించారు. టెక్నాలజీ మన అభివృద్ధికి ఉపయోగపడే సాధనమని, దానిని సక్రమంగా వినియోగించడం ద్వారా మరింత విజ్ఞానం సంపాదించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పే మార్గదర్శకాలను పాటించడం ఎంతో ముఖ్యమని, విద్యార్థి దశలోనే కష్టపడి చదవడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానికి అనుగుణంగా సాధన చేయాలని సూచించారు. హార్డ్ వర్క్తో పాటు స్మార్ట్ వర్క్ కూడా సమతుల్యంగా ఉండాలని, ఇంటెలిజెన్స్తో కూడిన కృషి ఉంటేనే వివిధ రంగాల్లో విజయాలు సాధించగలమని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన అనేక మంది ఉన్నత స్థాయిలో ఉన్నారని, చదువుకు పేదరికం ఎప్పటికీ అడ్డంకి కాదని పేర్కొన్నారు. మంచి కెరీర్ గైడెన్స్ అందుబాటులో ఉందని, విదేశాల్లో కూడా ఉన్నత విద్యకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తాము చదివిన కాలంలో అవకాశాలు పరిమితంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం విద్యార్థులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలను చేరుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. తమ భవిష్యత్తును నిర్మించుకునే దిశగా నిబద్ధతతో కృషి చేస్తే విజయాలు తప్పక మీవేనని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో విద్యార్థులు చిన్న చిన్న కారణాలకే ఆత్మహత్యలకు పాల్పడడం అత్యంత విచారకరమని అన్నారు. చదువుల్లో విఫలమవడం జీవితంలో అంతిమం కాదని, ప్రతి వైఫల్యం మనకు ఒక పాఠాన్ని నేర్పుతుందని తెలిపారు. ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని, అది చట్టపరంగా కూడా నేరమని స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు, ఒత్తిడులు ఎదురైనప్పుడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా స్నేహితులతో మాట్లాడి పరిష్కారం కనుగొనాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే తప్పులను సరిదిద్దుకుని, భవిష్యత్తులో అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఆడపిల్లలు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ చదువును మధ్యలో ఆపకూడదని, విద్యే వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే, రాబోయే రోజుల్లో మీరు చదువుకున్న అదే కళాశాలకు ముఖ్య అతిథులుగా తిరిగి రావాలని పేర్కొన్నారు.అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల, మైనార్టీ ఇంటర్మీడియట్, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన షైనింగ్ స్టార్స్ తొమ్మిది మంది విద్యార్థులు షేక్ అబ్దుల్ రహిమాన్, కల్వీ ముఖేష్, సెట్టెప్ప దీపిక, పణ్యం అలీహ సుల్తానా, బీరేపల్లి మౌళ్య, కూరపాటి హేమంతి, పింజారీ దౌలసాబ్, షేక్ ఆఫ్రిన్, గుడిసే చందన విద్యార్థులతో పాటు జిల్లా స్థాయిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కూడా సన్మానించి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సురేష్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన్న, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్, ఇంటర్మీడియట్ డిస్టిక్ కో ఆర్డినేటర్ శ్రీదేవి, సమగ్ర శిక్ష ఏపీసి లోకరాజు , కళాశాలల ప్రిన్సిపాల్ లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కళారాధన వేసవి శిక్షణ శిబిరం కోచ్ లతో సమీక్షా సమావేశం

**సమీక్ష నిర్వహించిన కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ**

**మే 1వ తేదీ నుండి కేఎన్ఎం మున్సిపల్ పాఠశాలలో కళారాధన లలిత కళల ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం**

**ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు.**



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 30 ( నంది పత్రిక )** కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ, నంద్యాల మహిళా వైద్యుల విభాగం,నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం 25 వ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి జూన్ 2 వ తేదీ వరకు "కళా సాధన -2026" పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ గురువారం స్థానిక కళారాధన కార్యాలయంలో శిక్షణ ఇచ్చే కోచ్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రావు ,డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ పూర్తి ఉచితంగా శిక్షణ ఇస్తున్నప్పటికీ, కోచ్ లు సమయపాలన పాటిస్తూ, నిబద్ధతతో పిల్లలకు లలిత కళలలో ఆసక్తి పెంచే విధంగా శిక్షణ శిబిరం కొనసాగాలని ఆకాంక్షించారు. కోచ్ లకు కళారాధన తరుపున గౌరవ పారితోషకం ప్రతి సంవత్సరం లాగానే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉదయం కోచ్ లకు అల్పాహారం నెలరోజుల పాటు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్య సంగీతంలో గిటార్,కీబోర్డ్,మిమిక్రీ, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 32 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతాయని తెలిపారు. జూన్ రెండవ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు నంద్యాల ఐఎంఏ, నంద్యాల మహిళా వైద్య విభాగం, నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని, శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రం అందజేస్తామని తెలిపారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు విద్యార్థుల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు.

సమీక్షా సమావేశంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శులు అన్నెం శ్రీనివాసరెడ్డి,రంగనాథ్, కోఆర్డినేటర్లు మజీద్ మున్నా, మధు,వెంకటేశ్వర్లు కోచ్ లు కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని,రజాక్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర, శివకుమార్, సతీష్ ,మధు, రాజా ,ఆది, తరుణ్, సీతారాం, రాజ్ కుమార్, సత్యనారాయణ పాల్గొని శిబిరం విజయవంతానికి పలు సూచనలు చేశారు. శిక్షణ శిబిరంలో శిక్షణ పొందదలిచిన విద్యార్థులు మే 1వ తేదీ ఉదయం ఏడు గంటలకు నేరుగా శిబిరం నిర్వహించే స్థలానికి రావాలని కోరారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8142962974,7989627760,6300715927

## మాజీ డీజీపీ శివధర్ రెడ్డిపై నూతన డీజీపీ సీవీ ఆనంద్ ప్రశంసలు

డీజీపీగా పదవీ విరమణ చేసిన బి. శివధర్ రెడ్డికి నూతన డీజీపీ సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. కార్యనిర్వహణలో ఆయన శక్తిసామర్థ్యాలను ప్రశంసించారు. 32 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో శివధర్ రెడ్డి ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలను సీవీ ఆనంద్ గారు కొనియాడారు. ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజం ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో పనిచేస్తూ,

అనేక ఎన్‌కౌంటర్లు, నక్సలైట్ల లొంగుబాటులో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేశారు. 'ఆపరేషన్ కగార్' వంటి కీలక ఆపరేషన్లను విజయవంతంగా అమలు చేసి, పెద్ద ఎత్తున ఆయుధాల సీజింగ్, మావోయిస్టుల లొంగుబాటుకు కారకులయ్యారని ప్రశంసించారు. కేవలం శాంతిభద్రతలే కాకుండా, పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన పథకాలు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు.

గతంలో ఉన్న కమ్యూనల్ సమస్యలు, నక్సలిజం స్థానంలో ఇప్పుడు సరికొత్త సవాళ్లు వచ్చి చేరాయని సీవీ ఆనంద్ తెలిపారు.

# వాచ్ డాగ్ కమిటిల ద్వారా వాగులు, వంకలు పరిరక్షించండి

## అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూముల పై చర్యలు చేపట్టండి

## జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు నంది పత్రిక బ్యూరో**.....వాచ్ డాగ్ కమిటిల ద్వారా వాగులు, వంకలు పరిరక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంకాలం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో వాగులు, వంకలు సంరక్షించే వాచ్ డాగ్ కమిటి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూడ కర్నూలు నగరంలోని ఐదు ప్రాంతాల్లో అక్రమంగా నివాసం ఏర్పరుచుకున్న వారిని గుర్తించి, వారి నివాసాలను తొలగించి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అలాగే అర్హులైన వారికి టిడ్కో గృహాలు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కల్లూరు మండలంలో మొత్తం 337 మంది నివాసితులు ఉండగా, అందులో 79 మందిని ఇప్పటికే ఖాళీ చేయించామని తెలిపారు. ఇంకా సుమారు 200 మంది మిగిలి ఉన్నారని, వారిలో 120 మందికి టిడ్కో గృహాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన 80 మంది నివాసం లేని అర్హులకు కూడా గృహాలు కల్పించి, సంబంధిత భూములను పరిరక్షించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కోడుమూరు, ఎమ్మిగనూరు ప్రాంతాల్లో కూడా సంయుక్త తనిఖీలు నిర్వహించి, అన్యాక్రాంతమైన భూములను పూర్తిగా రక్షించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశానికి కల్లూరు తాసిల్దార్ ఆంజనేయులు , కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవికుమార్, ఎమ్మిగనూరు తహసిల్దార్ శ్రీనివాసులు , ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ , ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూల్ మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు , ఆదోని తహసీల్దార్ శేశపణి , ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి , కర్నూలు ఆర్డీవో ఆఫీస్ ఏవో హాజరయ్యారు.

# ఏ ఐ వై యఫ్ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఏ ఐ వై యఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుండాల సంతోష్ కుమార్




**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై యఫ్ ) కర్నూల్ జిల్లా జనరల్ బాడీ సమావేశం సీపీఐ జిల్లా కార్యాలయంలోని సి.ఆర్ భవన్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఈ. శ్రీరాములు అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గండాల సంతోష్ కుమార్, మాజీ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు మాజీ జిల్లా కార్యదర్శి మున్నెప్ప హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గండాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యువత, కార్మికులు, రైతుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు,నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్నా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు,ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని అన్నారు,విద్య, వైద్య రంగాల్లో ప్రైవేటీకరణ పెంచుతూ సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు.అన్ని ప్రభుత్వ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి,నిరుద్యోగ భృతి అమలు చేయాలి,పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు నిర్వహించాలి,విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ నుంచి రక్షించాలి,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి,జిల్లాలో మండల స్థాయిలో యువజన కమిటీలను బలోపేతం చేయడం,నిరుద్యోగ సమస్యపై ప్రత్యేక ఉద్యమాలు చేపట్టడం,ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంరాబోయే రోజుల్లో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడంజిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ యువతను రాజకీయంగా చైతన్యవంతం చేయడం అవసరమని, సామాజిక న్యాయం కోసం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.జిల్లాలో యువజన సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ బీసన్న, రమేష్, హనుమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దయ్య, జాఫర్ పటేల్, రంజిత్ గౌడ్, అల్తాఫ్, నాగరాజు, సురేష్, లక్ష్మన్న, శ్రీకాంత్, అఖిల్, చంటి, అశోక్ రవి, కళాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ భూలక్ష్మి సమేత శ్రీ లక్ష్మి చెనకేశవస్వామి తిరుకళ్యాణ మహోత్సవం



**అవుకు నంది పత్రిక...** అవుకు మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో ఎంతో కన్నుల పండుగగా శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవ తిరుణాల ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది,ఈ కళ్యాణానికి హాజరైనటువంటి ఎక్స్ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , గ్రామంలో కళ్యాణానికి హాజరై,ఉత్సవ కమిటీతో కలిసి కులాలకు మతాలకు అతీతంగామెట్టుపల్లి గ్రామం నుండి ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నటువంటి వివిధ రకాల ఉద్యోగులు మరియు కళాకారులకు ఆయన చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది, మొదటగా కొవ్వూరి భాస్కర్ కి కానిస్టేబుల్ గా నీతి నిజాయితీలతో నిబద్ధతతో ఉద్యోగం నిర్వహిస్తున్నాడని సన్మానం చేయడం జరిగినది అలాగే కొవ్వూరి మద్దిలేటి స్వామి ఫారెస్ట్ ఆఫీసర్ గా ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నాడని మరియు రిటైర్డ్ హెడ్మాస్టర్ జీవయ్య సార్ ని కూడా సార్ ని కూడా సన్మానించడం జరిగినది, అలాగే చాకలి మద్దిలేటి మెట్టుపల్లి గ్రామం పేరును తన స్టేజ్ కలలతో పలు గ్రామాలలో తన ప్రదర్శనలు చేసి జిల్లావ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా మెట్టుపల్లి గ్రామాన్ని ఎంతో గొప్పగా వినిపించే విధంగా చేశాడు అందుకనే ఆయన కూడా సన్మానం చేయడం జరిగినది, ఎన్ని ఆటంకాలు వచ్చినా తిరు కళ్యాణ మహోత్సవం,ఉత్సవ కమిటీ ఘనంగా నిర్వహించడం జరిగింది చివరగా సమరసత సేవా ఫౌండేషన్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు సతీష్ అయ్యగారు కమిటీ సభ్యులతో కలిసి ఊరేగింపును కాయతో మొదలుపెట్టి ఊరేగించడం కోస మెరుపు,ఎట్టకేలకు శ్రీ మూల విరాట్ శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం మెట్టుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో వెలసినటువంటి చెన్నకేశవ స్వామి మహోత్సవం ఎంతో కన్నుల పండుగగా శోభాతి క్షేయగా జరిగినది, అందుకు గాను గ్రామంలో ఉన్నటువంటి పలు ప్రజలు ఉత్సవ కమిటీకి అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి ఎక్స్ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి మరియు కాటసాని తిరుపాల్ రెడ్డి కి కాటసాని ప్రసాద రెడ్డి కి ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# రాజకీయ పార్టీల బి.ఎల్.ఏ ల పూర్తి జాబితా సమర్పించాలి



## ఎస్.ఐ.ఆర్ లో మ్యాపింగ్ వంద శాతం పూర్తి చేయాలి

## పాణ్యం నియోజకవర్గం ఎన్నికల అధికారి/జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో**....స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్. ఐ. ఆర్.) పెండింగ్ లో ఉన్న మ్యాపింగ్ పనులు పూర్తి చేయాలని, పాణ్యం నియోజకవర్గం ఎన్నికల అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్లో పాణ్యం నియోజకవర్గం సంబధించిన ఫారం -6, ఫారం - 7, ఫారం - 8, ఎస్.ఐ.ఆర్ సంబధిత ఎన్నికల అంశాలపై పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు పాణ్యం నియోజకవర్గ ఎన్నికల అధికారి నూరుల్ ఖమర్ మాట్లాడుతూ...ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బి. ఎల్ ఏ లు ) తమకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని స్పష్టం చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా ఇప్పటివరకు సుమారు 70 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 30 శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వాటిలో కొంతమంది ఓటర్లు పక్క నియోజకవర్గాలకు సంబంధించినవారని గుర్తించినట్లు వివరించారు. అలాగే, ఓటరు నమోదు మరియు సవరణకు సంబంధించిన ఫారం-6, ఫారం-7 దరఖాస్తులు అధికంగా వస్తున్నాయని పేర్కొన్నారు. ఫారం-7 కింద ఇప్పటివరకు సుమారు 2800 ఓటర్ల తొలగింపు (డిలీషన్) ప్రక్రియ పూర్తి చేయబడిందని, అందులో 1900 మంది డబుల్ ఓటర్లుగా గుర్తించి, వారి అభ్యర్థన మేరకు ఒక చోట ఉన్న ఓటును తొలగించినట్లు తెలిపారు. అదేవిధంగా, స్థిర నివాస మార్పు (పర్మనెంట్ షిఫ్టింగ్) కారణంగా కొంతమంది ఓటర్లు జాబితా నుంచి తొలగించబడినట్లు చెప్పారు. అలాగే సుమారు 350 మంది మరణించిన ఓటర్ల పేర్లు కూడా జాబితా నుంచి తొలగించినట్లు వివరించారు.ఇంకా, ఫారం-6 ద్వారా సుమారు 4000 మంది



కొత్త ఓటర్లు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో, ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం రాజకీయ పార్టీలు, బూత్ లెవల్ ఏజెంట్లు మరియు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

అలాగే, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి, సహకరించాలని కోరారు. గత సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిన విధంగా కళాశాలలో ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు.ఈ సమావేశానికి కల్లూరు తాసిల్దార్ ఆంజనేయులు , పాణ్యం ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ అనురాధ , ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం ఇన్చార్జి తహసీల్దారులు , రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి ప్రతినిధి రామ్మోహన్ రెడ్డి , తెలుగుదేశం నుండి యశ్వంత్ రెడ్డి , వైఎస్ఆర్సిపి నుండి సురేష్ , జనసేన నుండి మంజునాథ్ తదితరులు హాజరయ్యారు.

# గ్రామీణ ప్రజాస్వామ్య దిశ నిర్దేశక వేదిక - రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్

## రాష్ట్ర కన్వీనర్ గంట వినయ్ నాయుడు

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశం గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ఒక కీలక ముందడుగు అని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర కన్వీనర్ గంటా వినయ్ నాయుడు తెలియజేశారు. శు క్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ అబ్జర్వర్ విజయ్ కృష్ణ ముఖ్యఅతిథిగా, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు అధ్యక్షతన జరిగిన కర్నూలు జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ సమావేశంలో కిరణ్ నాయుడు మాట్లాడుతూ భారతదేశంలో స్థానిక స్వయం పాలనకు పునాది అయిన 73వ రాజ్యాంగ సవరణ భావజాలాన్ని ప్రజల్లో విస్తరించడం, గ్రామ స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని పెంపొందించడం, యువత మరియు ప్రతిభావంతులైన నాయకులను గుర్తించి వారికి సముచిత అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. రాజీవ్ గాంధీ ప్రతిపాదించిన పంచాయతీ రాజ్ సిద్ధాంతం గ్రామ స్వరాజ్యాన్ని సాధించడమే కాకుండా, ప్రజల పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా మార్గనిర్దేశం చేస్తుంది. అదే ఆలోచనా ధోరణిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమావేశం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, బాధ్యతాయుతమైన మరియు ప్రజాకేంద్రీకృత నాయకత్వాన్ని ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తంగా, ఈ సమావేశం ప్రజాస్వామ్య విలువలను బలపరచడంతో పాటు గ్రామస్థాయి పాలనలో పారదర్శకత, బాధ్యత మరియు సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే ఒక ప్రాముఖ్యమైన వేదికగా నిలుస్తుందని వినయ్ నాయుడు తెలియజేశారు. అనంతరం డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో త్వరలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా కమిటీలను బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కుంటామని క్రాంతి నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకట్ అప్పారావు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష,



నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ఎం ఖాసిం వలి, అనంతరత్నం మాదిగ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ యన్ సి బజారన్న, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి మీసాల సుమలత, ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ దేవి శెట్టి ప్రకాష్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమనుల్లా, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధకృష్ణ, ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్ ఈ లాజరస్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, మంత్రాలయం కోసిగి జిలాని, గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాలిక్ భాష, గోనెగండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముల్లా ఖాసీం వలి, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ మాజీ కౌన్సిలర్ వెంకట స్వామి, తిరుపాలు, ప్రభాకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్

## ప్రారంభించిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి





**నంది పత్రిక -ప్యాపిలి** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి దోహదపడతాయని మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్యాపిలి పట్టణంలోని గర్ల్స్ స్కూల్ మైదానంలో కీ.శే. పోతిరెడ్డి ధీరజ్ రెడ్డి జన్మదినోత్సవ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.ముందుగా కీ.శే. ధీరజ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి టాస్ వేసి, బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ధీరజ్ రెడ్డి జ్ఞాపకార్థం ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలోపోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,పోతిరెడ్డి రజనీకాంత్ రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, సీనియర్ నాయకులు బోరెడ్డి కృష్ణారెడ్డి, మెట్టుపల్లి వెంకటేశ్వరరెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, బోరెడ్డి రాము, బోరా మల్లి, ప్రభాకర్ రెడ్డి, మహీధర్ రెడ్డి, నిజాముద్దీన్, విగ్నేశ్వర్ రెడ్డి, సాగర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కొండయ్య, కొలిమి బషీర్, సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రం అభివృద్ధికి ఇంటాక్ సంస్థ సహకారం



**మహానంది ఏప్రిల్ 30 (నంది పత్రిక):-** మహానంది క్షేత్రం అభివృద్ధికి ఇంటాక్ సంస్థ సహకారం అందిస్తున్నట్లు ఈవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు పాండిచ్చేరి రాష్ట్రం కు చెందిన ఇంటక్ సంస్థ అరుల్ బృందం ప్రతినిధులు మహానంది క్షేత్రంను సందర్శించారు. మహానంది క్షేత్రంలో క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు పరిశీలించారు.యాత్రికుల సౌకర్యార్థం కల్పించాల్సిన అభివృద్ధి పనులు,సౌకర్యాలు తదితర వాటిపై అధ్యయనం చేశారు.ఆలయ అభివృద్ధిపై ఈవో వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, పర్యవేక్షకులు సుబ్బారెడ్డి, నీలకంఠేశ్వర రాజు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి తో సమావేశంలో పాల్గొనడానికి జిల్లా నుండి ఎంపికైన నలుగురు అధికారులు






**బీమవరం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 30నంది పత్రిక** ఇటీవల ముంబైలో 'బిజినెస్ రిఫార్టర్' అవార్డు అందుకున్న ముఖ్యమంత్రి ఆ అనుభవాలను ఈరోజు గురువారం తుళ్లూరు సీ.ఆర్.డీ.ఏ కార్యాలయంలో అధికారులతో పంచుకోనున్నారు.అనంతరం ముఖ్యమంత్రి అధికారులతో కలిసి విందులో పాల్గొననున్నారు.ముఖ్యమంత్రి అనుభవాలను తెలుసుకునే కార్యక్రమంలో జిల్లా నుండి అవకాశం పొందుతాం పొందిన వారిలో డి ఆర్ డి ఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, ఐసిడిఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, డీఈవో ఇ.నారాయణ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డి.ఎం. ఎండి ఇబ్రహీం, నీటిపారుదల శాఖ ఈఈ రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా వీరికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## హత్యకు గురైన వడ్డే మనోజ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి




**కల్లూరు నంది పత్రిక...** .కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఈ నెల 23వ తేదీన దారుణ హత్యకు గురైన వడ్డే మనోజ్ కుమార్ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకుని, కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మీదివేముల ప్రభాకర్ రెడ్డి ,ఉయ్యాలవాడ గ్రామ నాయకులు నాగేశ్వర్ రెడ్డి , రామిరెడ్డి , పల్లె మోహన్ రెడ్డి , మాజీ సర్పంచ్ మాదన్న , నాగరాజు , ఎం శివశంకర్ రెడ్డి , డీలర్ నారాయణ , వెంకటరాముడు , గాజుల లక్ష్మీనారాయణ , బోయ సుబ్బరాయుడు , తలారి శివకుమార్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చలివేంద్రం వద్ద పండుగ వాతావరణం.

### నరసింహస్వామి జయంతి సందర్భంగా వందలాది మందికి మజ్జిగ పంపిణీ.




**శిరివెళ్ల (నంది పత్రిక)** ఒక వైపు మండుతున్న ఎండలు, మరోవైపు జనాలకు గొంతులు ఎండుతుండగా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాహం సమస్యలు తీరుస్తూ మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్నారు. దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా అధ్యక్షులు ఏ.నాగమల్లేశ్వర రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి మజ్జిగ పంపిణీ చేపట్టగా గ్రామ ప్రజలు ప్రయాణికుల నుండి పండుగ వాతావరణం నెలకొన్నది. అధిక ఉష్ణోగ్రత నుంచి ఉపశమనం పొందడానికి దాతల సహకారంతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి శుభ సందర్భంగా ప్రజలకు ఉచితంగా చల్లని మజ్జిగను పంపిణీ వితరణ చేసినట్లు దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. గూడపురెడ్డి రమణారెడ్డి రేణుక మరియు నాగమల్లేశ్వర్ రెడ్డి రుక్మిణి మరియు శ్రీనివాసరెడ్డి, మోహన్ రెడ్డి, మరియు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ దాతల ఆర్థిక సహాయ సహాకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాగమల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండల నాయకులు నాగేంద్ర మల్లికార్జున్ రెడ్డి, నాగమల్లేశ్వర్ రెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ డిఎమ్ఇ & ప్రొఫెసర్ డాక్టర్ రేవతి సేవలు అభినందనీయం..

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** రీజినల్ కంటి వైద్యశాలలో పనిచేస్తున్న అడిషనల్ డీఎంఈ క్యాడర్ & ప్రొఫెసర్ డాక్టర్ రేవతి సేవలు అభినందినీయమని అడిషనల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ తెలిపారు. గురువారం ప్రాంతీయ కంటి వైద్యశాలలో 30 సంవత్సరాలు ప్రభుత్వ సర్వీస్ని పూర్తిచేసుకుని పదవి విరమణ తీసుకున్న కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ రేవతిని ఐ హాస్పిటల్ ఏపీ జి డి ఏ, కేఎంసీల తరపున పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వారి సేవలను గురించి కొనియాడారు. ఏపీ జి డి ఏ ప్రెసిడెంట్ డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలో ఎటువంటి రిమార్కులు లేకుండా పదవీ విరమణ తీసుకోవడం మరియు మంచి ఉత్తమ సేవలందించినందుకు ఏపీ జిడిఎ తరఫున ధన్యవాదాలు తెలిపారు. రీజనల్ ఐ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐ హాస్పిటల్ ప్రొఫెసర్ లు ఏపీ జిడిఎ నాయకులు కెఎంసి విభాగాల ప్రొఫెసర్లు, సింధియా శుభప్రద,డా. లక్ష్మి,డా. బాలేశ్వరి,డా. రామ్ శివ నాయక్, ఐ హాస్పిటల్ ఇంచార్జ్ హెచ్ వోడి డాక్టర్ యుగంధర్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ వైఎంఎస్ ప్రసాద్, డా. అనురాధ ,డా. వైఎంఎస్ ప్రసాద్, అసిస్టెంట్లు డా. కే ఎల్ ఎం రాజు, డా, వెంకటన్న ,డా. సలీం బాషా డా గంగన్న, డా. శివప్రియ,డా. లీలావతి డా. హరిహరిప్రసాద్, ఈ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## మెడికల్ మాఫియా ను అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడండి

## చంద్రబాబునాయుడు ను హెచ్చరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో ఫార్మసీ చట్టం (1948), డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం (1940) ఉల్లంఘనలు, నకిలీ/కల్తీ ఔషధాల వ్యాప్తి మరియు వ్యవస్థాగత వైఫల్యాలపై అత్యవసర జోక్యం కోరుతూ సమర్పిస్తున్న మెమోరాండం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నకిలీ, కల్తీ ఔషధాల బెడద మరియు ఔషధ నియంత్రణ వ్యవస్థలో కనిపిస్తున్న వైఫల్యాల పట్ల మా తీవ్ర ఆందోళనను తెలియజేస్తూ, ఈ క్రింది అంశాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము. 1. ఫార్మసీ చట్టం – 1948 మరియు డ్రగ్స్ నిబంధనల ఉల్లంఘన ప్రస్తుతం రాష్ట్రంలోని మెజారిటీ రిటైల్ మెడికల్ షాపుల్లో రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్‌ల పర్యవేక్షణ లేకుండానే మందుల పంపిణీ జరుగుతోంది. ఇది రోగుల ప్రాణాలకు ముప్పు కలిగించడమే కాకుండా, చట్టబద్ధమైన నిబంధనలను తుంగలో తొక్కడమే.

**చట్టపరమైన నిబంధనలు:** ఫార్మసీ చట్టం–1948 (సెక్షన్ 42 – జ, ఞ) మరియు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ రూల్స్–1945 (రూల్ 65) ప్రకారం, రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ ప్రత్యక్ష పర్యవేక్షణ లేకుండా మందులు అమ్మడం నేరం. **శిక్షలు:**'జన్ విశ్వాస్ చట్టం–2023' ప్రకారం ఈ ఉల్లంఘనలకు 3 నెలల జైలు శిక్ష లేదా రూ. 2 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. **వైఫల్యం**: ఇన్ని కఠిన నిబంధనలు ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ లేదా డ్రగ్ కంట్రోల్ విభాగం ద్వారా ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడం గమనార్హం.

2. మాదకద్రవ్యాల వ్యాపార మాఫియా మరియు జనరిక్ ఔషధాల దుర్వినియోగంప్రజా ఆరోగ్యానికి విఘాతం కలిగిస్తూ "డ్రగ్ ట్రేడ్ మాఫియా" వ్యవస్థను శాసిస్తోంది.వాణిజ్య లాభాల కోసం నాణ్యత లేని లేదా ధృవీకరించబడని జనరిక్ మందులను రోగులకు విక్రయిస్తున్నారు. ఫార్మసిస్ట్ ద్వారా జరగాల్సిన రోగి కౌన్సిలింగ్ లోపించడం వల్ల ప్రత్యామ్నాయ మందుల వినియోగంలో పారదర్శకత కరువైంది. 3)తనిఖీలలో లోపాలు మరియు లైసెన్సింగ్ అవకతవకలు(డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ రూల్స్ (ఫారం 35) ప్రకారం ప్రతి ఏటా తప్పనిసరిగా జరగాల్సిన తనిఖీలు క్షేత్రస్థాయిలో జరగడం లేదు.

**జవాబుదారీతనం లేకపోవడం:**డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు భౌతిక తనిఖీలు చేయకుండానే నివేదికలు రూపొందిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లైసెన్స్ పునరుద్ధరణ: ఫార్మసిస్ట్ రిజిస్ట్రేషన్ చెల్లుబాటును ధృవీకరించకుండానే డ్రగ్ లైసెన్స్‌లను (ఫారం 20, 21) పునరుద్ధరిస్తున్నారు. ఇది చట్టం యొక్క మూల ఉద్దేశ్యాన్ని నీరుగారుస్తోంది.4) రాష్ట్రంలో పెరుగుతున్న నకిలీ మరియు కల్తీ ఔషధాల ముప్పు ప్రముఖ వార్తా సంస్థల (ఈనాడు, హిందూ, టైమ్స్ ఆఫ్ ఇండియా) కథనాల ప్రకారం, రాష్ట్రంలో నకిలీ యాంటీబయాటిక్స్, కల్తీ ఐవీ ద్రవాలు మరియు ఇంజెక్షన్ల చలామణి ఆందోళనకరంగా పెరిగింది. ఇది సెక్షన్ 17ఙా, 17దీ మరియు 18(ఙా)(అ) ప్రకారం తీవ్రమైన నేరం.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) డిమాండ్లు:ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు మరియు ఔషధ నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ క్రింది చర్యలు చేపట్టాలని కోరుతున్నాము: 1. స్టేట్ డ్రగ్ ఇంటెలిజెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్: ఔషధ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. 2. పారదర్శకత: జిల్లాల వారీగా నకిలీ మందుల కేసులను బహిరంగ పరచాలి. 3. శ్వేతపత్రం: రాష్ట్రంలో ఔషధాల నాణ్యత మరియు అమలుపై వార్షిక శ్వేతపత్రాన్ని విడుదల చేయాలి. 4. టెక్నాలజీ వినియోగం: మందుల సరఫరాలో పారదర్శకత కోసం 'బార్ కోడ్' ఆధారిత ట్రేసబిలిటీ సిస్టమ్‌ను అమలు చేయాలి. 5. సమగ్ర ఆడిట్: రాష్ట్రంలోని అన్ని హోల్ సేల్ మరియు రిటైల్ ఔషధ కేంద్రాల్లో తక్షణమే సమగ్ర తనిఖీలు (ఆడిట్ ) చేపట్టాలి. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ అంశంపై అత్యవసరంగా స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నాము.

## జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సేవలు

### ఎయిరోడ్రోమ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### జూన్‌లో ఎయిర్ పోర్టు కొత్త టెర్మినల్ ప్రారంభం

### భద్రత, మౌలిక సదుపాయాలు, అదనపు విమాన సర్వీసులపై దృష్టి



**వై ఎస్ ఆర్ కడప,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 30 నంది పత్రిక** జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సర్వీసులు చేరువ కానున్నాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. ఎయిరోడ్రోమ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కడప ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, జూన్ మాసంలో కొత్త డొమెస్టిక్ టెర్మినల్ భవనాన్ని నిర్వహణలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని.. భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా విమానాశ్రయాల్లో ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగు పరుస్తోందన్నారు. నూతన టెర్మినల్‌ను ప్రారంభించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. టెర్మినల్ ప్రారంభానికి ముందే అవసరమైన విద్యుత్ సరఫరా, నీటి సౌకర్యం, భద్రతా సిబ్బంది అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు.

విమాన భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలకు చీూజలు కఠినంగా ఇవ్వాలని, ఎత్తైన భవనాలపై రెడ్ అబ్స్ట్రక్షన్ లైట్లు తప్పనిసరిగా అమర్చాలని పేర్కొన్నారు. పక్షుల ప్రమాదాన్ని నివారించేందుకు చెత్త నిర్వహణ, పందుల పెంపకం, నీటి గుంతల నియంత్రణపై స్థానిక సంస్థలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎయిర్‌పోర్ట్ భద్రతకు సంబంధించి, రాష్ట్ర పోలీస్ విభాగం పరిమితి భద్రతను బలోపేతం చేయాలని, పరిసర ప్రాంతాల్లో నివసించే వ్యక్తుల నేపథ్యాన్ని పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా ప్రముఖుల రాకపోకల సమయంలో ప్రజల రద్దీ నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రన్‌వే విస్తరణ మరియు వ్యవస్థ ఏర్పాటు కోసం సేకరించిన భూముల్లో పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ఎమర్జెన్సీ యాక్సెస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు.ప్రస్తుతం హైదరాబాద్‌కు రోజువారీ, చెన్నై మరియు విజయవాడకు ప్రత్యామ్నాయ రోజుల్లో విమాన సర్వీసులు నడుస్తున్నాయని, కొత్త టెర్మినల్ ప్రారంభం తర్వాత మరిన్ని విమాన మార్గాలను ప్రారంభించేందుకు ఎయిర్‌లైన్స్‌తో చర్చలు జరుగుతున్నాయన్నారు.అదేవిధంగా, ఎయిర్‌పోర్ట్ భద్రతకు ముప్పు కలిగించే అడవి జంతువులను తొలగించేందుకు అటవీ శాఖతో కలిసి చర్యలు చేపట్టాలని సూచించారు. ఙాఙా× భూముల మ్యూటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.ఎయిర్‌పోర్ట్ భద్రతా అంశాల్లో హైజాక్ వంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఏ పరిస్థితిలోనైనా వెంటనే స్పందించేలా కంటెంజెన్సీ ప్రణాళికలు సిద్ధంగా ఉంచాలన్నారు. ఏరో డ్రమ్ లో భద్రతా వాహనాల ఏర్పాటు కోసం.. రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పోరేషన్, పోలీసు శాఖల సమన్వయ నిర్ణయంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసరాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో కడప మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పొదార్, ఏయిర్ పోర్ట్ డిజిఎం లు రాజేశ్వర్, తిరుమల మురగన్, ఆపరేషన్ ఇంచార్జ్ దామోదర్, సభ్యులు, పోలీసు, రెవెన్యూ, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేయాలి.



### జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**వై ఎస్ ఆర్ కడప, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 30 నంది పత్రిక** జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు కల్పించి, పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కడప కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాలులో.. జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (ఞ×ఙాజ) సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... పారిశ్రామిక వనరులు పుష్కలంగా ఉన్నాయని, జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. పరిశ్రమల ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ క్రింద గడచిన త్రైమాసిక కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి సంబంధించి వివిధ రాయితీల మంజూరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, గ్రౌండ్ వాటర్, సాంఘిక సంక్షేమం, అగ్నిమాపక, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు. అంతకుముందు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జిఎం చాంద్ బాషా సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో సిక్కి డిసి డి. జ్ఞాన ప్రకాష్, డీఐఏ కోఆర్డినేటర్ రమణ, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ చిన్నారావు, ఎల్డిఎం జనార్ధనం, సోషల్ వెల్ఫేర్, డిఆర్డీఏ, మెప్మా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ అధికారులు, డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, ఏపీఐఐసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మండల కన్వీనర్ కుమారుడు వివాహానికి హాజరైన మాజీ మంత్రి బుగ్గన.



**బేతంచెర్ల ఏప్రిల్ 30 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి కుమారుడు కె.మధుమోహన్ రెడ్డివివాహ సంగర్భంగా బేతంచెర్ల పట్టణానికి చెందిన బొబ్బల సుధాకర్ రెడ్డి కుమార్తె మధు చంద్రికతో గురువారం నాడు వివాహం, బేతంచెర్ల పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపము లో జరిగినది. ఈ వివాహానికి హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మాజీ మంత్రి బుగ్గనతోపాటు నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి,మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తు జావలి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్ లక్ష్మిరెడ్డి,వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, డోన్ మండల నాయకులు శ్రీరాములు, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, గజేంద్ర రెడ్డి, మెట్టు పల్లె వెంకటేశ్వర రెడ్డి, శివరామిరెడ్డి, జడ్పిటిసి రాజకుమార్,సోమేశ్ యాదవ్, బేతంచెర్ల మండలంలోని సర్పంచులు,కౌన్సిలర్లు,వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# ఎంపీడీవో, కార్యదర్శి పై జిల్లా పంచాయతీ అధికారి ఆగ్రహం




**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 30:** బండి ఆత్మకూరు ఎంపీడీవో గాయత్రితో పాటు, సంత జూటూరు కార్యదర్శి వెంకట చౌడయ్య పై స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు జిల్లా పర్యవేక్షక అధికారిణి, జిల్లా ఇన్చార్జి పంచాయతీ అధికారి లలితా బాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బండి ఆత్మకూరు సచివాలయాన్ని సందర్శించిన జిల్లా అధికారి లలితా బాయ్ ప్రత్యేకంగా కార్యదర్శి పనితీరును విచారించేందుకే ప్రత్యేకంగా బండి ఆత్మకూరుకు వచ్చారు. మధ్యాహ్నం వరకు కార్యదర్శి కోసం ఎదురుచూసిన పంచాయతీ అధికారి తర్వాత కార్యదర్శి కే ఫోన్ చేసి మాట్లాడారు. 15 నిమిషాలలో సచివాలయం వద్ద ఉండాలని ఫోన్ లోనే ఆదేశాలు జారీ చేశారు. సంతజూటూరు పంచాయతీ కార్యదర్శి పనితీరుపై ఏకంగా పంచాయతీరాజ్ కమిషనర్ కి ఫిర్యాదులు వెళ్లాయి. కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారి లలితా బాయ్ ఇక్కడికి వచ్చారు. కార్యదర్శి సచివాలయానికి చేరుకోగానే, నీవు వచ్చేంతవరకు నేను వేసి ఉండాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.సంత జూటూరులో నీవు చేస్తున్న పనులు ఏమిటి? నంద్యాలలో ఎందుకు ఉంటున్నావు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. సంత జూటూరులో విధులు నిర్వహిస్తున్నప్పుడు అక్కడే ఉండాలి కదా! నంద్యాలలో నిన్ను ఉండమని నేనేమైనా ఆదేశాలు ఇచ్చానా? అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కార్యదర్శి ఏదో చెప్పబోతూ ఉండగానే, నీవు చెప్పే విషయాలు నేను వినాల్సిన పనిలేదు! ముందు నేను చెప్పేది విను అంటూ మరోసారి ఆగ్రహించారు. నీవు విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదు. గ్రామంలో పారిశుద్ధ పనులపై ఫిర్యాదులు వస్తున్నాయి. రాష్ట్రస్థాయి అధికారులకు నీ మీద ఫిర్యాదులు వెళుతున్నాయి. నీ పనితీరు, ప్రవర్తనపై అనేకంగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ విషయంలో నీవు మూడు రోజుల్లో గా సంజాయిషీ ఇ చ్చుకోకపోతే నీ మీద శాఖ పరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో గాయత్రిని కూడా సచివాలయానికి ర ప్పించుకున్నారు. సంత జూటూరు గ్రామపంచాయతీలో ఓ కార్యదర్శి పనితీరు పట్ల ఫిర్యాదులు వస్తూ ఉంటే ఎంపీడీవో గా మీరేం చేస్తున్నారని అంటూ ఎంపీడీవో పై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యదర్శి ఇరువురు ఏం సంజయాషి రాసి ఇస్తారో రాసి ఇవ్వండి అంటూ అక్కడ ఆదేశించారు.

**సచివాలయం తనిఖీ** జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు గ్రామ వార్డు సచివాలయ జిల్లా అధికారి లలితా బాయ్ బండి ఆత్మకూర్ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించారు. జన గణనకు సంబంధించి సచివాలయ సిబ్బందితో సెల్ఫ్ ఎన్నుమరేషను చేయించారు. హరిత రాయబార్లు చెత్త సేకరణ విషయంలో సంబంధిత కార్యదర్శులు శ్రద్ధ వహించాలన్నారు. సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్య దర్శిలు, అక్బర్, సిరి, తోపాటు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# కొన్ని ఏళ్ల నిరీక్షణకు తెర, 22 ఎ భూ సమస్యల పరిష్కారం

**జిల్లా కలెక్టర్ చొరవపై హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**

**22 ఏ లో ఉన్న భూములను తొలగించుకోవడానికి మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనే ప్రక్రియ గురించి పెద్ద ఎత్తున ప్రజలలో అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**జిల్లాలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 22ఏ భూ సమస్యలను పరిష్కరించి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి లబ్ధిదారులకు స్వయంగా తొలగింపు ఉత్తర్వులను అందజేశారు.కలెక్టరేట్ కార్యాలయంలో 22 ఏ భూ సమస్యల పరిష్కారం చేసిన రైతులకు 22 ఏ తొలగింపు ఉత్తర్వులను కలెక్టర్ రైతులకు అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాదాపు కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాని భూ సమస్యలు ఇప్పుడు కొలిక్కి రావడంతో బాధితుల ముఖాల్లో చిరునవ్వులు విరిశాయన్నారు. భూ సమస్యల పరిష్కారంలో ఎవరైనా అధికారులు లంచం అడిగారా అని కలెక్టర్ ఆరా తీయగా.. “ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, అధికారులు చాలా బాగా సహకరించారు“ అని ప్రజలు బదులిచ్చారు.. వీఆర్ఓ (ఎ=ఏ), సర్వేయర్లు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సరైన మార్గదర్శకత్వం చేయడంతో ప్రక్రియ సులువుగా పూర్తయినట్లు లబ్ధిదారులు కలెక్టర్ తెలిపారు. కొన్ని ఏళ్ల పెండింగ్ సమస్యలు ఇంత వేగంగా, అవినీతికి తావు లేకుండా పరిష్కారం కావడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయన్నారు. 22 ఏ లో ఉన్న భూములను తొలగించుకోవడానికి మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనే ప్రక్రియ గురించి ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. తాము కూడా ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ఎంతమంది సమస్యలు పరిష్కారమయ్యాయి అని నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజలు సంతృప్తిగా ఉండాలనే విషయాన్ని చెప్పారన్నారు. రెవెన్యూ శాఖపై ఉన్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. 22ఏ భూముల డెలిషన్లు ఖచ్చితంగా జరగాలన్నారు. కొన్ని చోట్ల పట్టా భూములను ఇనామ్ భూములుగా మార్చిన సందర్భాలు ఉన్నాయని, దానివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. అటువంటి 36,000 కేసులను పరిష్కరించాము అన్నారు. ఇంకా ఎవరికైనా ఇలాంటి భూ సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, రికార్డులు సరిచూసి, నిజమైతే తప్పకుండా పరిష్కరిస్తాం అని కలెక్టర్ తెలిపారు. గతంలో భూమి రికార్డులలో “గవర్నమెంట్“ అని పడిపోవడం వల్ల, రైతులు తమ సొంత భూమిని అమ్ముకోవడానికి, తాకట్టు పెట్టడానికి లేదా పిల్లల చదువుల కోసం లోన్ తీసుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు ఆ సమస్యలు అన్ని పరిష్కారం అయ్యాయన్నారు. దాదాపు 36,000 కేసులను పరిష్కరించి, ఆ భూములను తిరిగి రైతుల పేరు మీదకు మార్చడం జరిగిందన్నారు. ఇప్పుడు ఆ భూమి మళ్ళీ వారి సొంతం కావడం వల్ల అమ్మాయిల పెళ్లిళ్లకు లేదా ఇతర అవసరాలకు వారు ఆ భూమిని వినియోగించుకోవచ్చు అన్నారు. భూమి రికార్డులు సరికావడం వల్ల ‘అన్నదాత సుఖీభవ‘ వంటి ప్రభుత్వ పథకాల డబ్బులు కూడా మళ్ళీ రైతుల ఖాతాల్లో పడుతున్నాయన్నారు. ఈ మార్పుల గురించి అందరికీ తెలియజేయాలని,

దీనివల్ల ఇంకా ఎవరైనా ఇబ్బంది పడుతుంటే వారు కూడా ముందుకు వచ్చి తమ భూమి రికార్డులను సరిచేయించుకుంటారని అధికారి సూచించారు. అనంతరం లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కొన్ని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న తమ భూ చిక్కులు ఇప్పుడు పరిష్కారమవ్వడంపై ప్రజలు కలెక్టర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత నవంబర్ మరియు ఈ ఏడాది ఫిబ్రవరిలో దరఖాస్తు చేసుకున్న మాకు కూడా తక్కువ సమయంలోనే న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.. రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోవెలకుంట్ల ప్రజాసంఘాలకు మైకు మరియు ఎలక్ట్రానిక్ పరికరాలు అందజేసిన ఏఎస్ఐ బత్తుల ఓబులేసు



**కోయిలకుంట్ల నంది పత్రిక .....** కోయిలకుంట్ల మండల పరిధిలో ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకత్వానికి ఏఎస్ఐ బత్తుల ఓబులేసు మైకు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఇవ్వడం చాలా సంతోషకరమని ఆయనను ప్రజాసంఘాల నాయకులు అభినందించారు. ప్రజా సంఘాల నాయకులు నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గళం విప్పాలని ఆయన ఈ సందర్భంగా నాయకత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బందెల ఓబులేసు, నవీన్, దండు రామసుబ్బయ్య పాల్గొన్నారు.

## వేంపల్లిలో విచారణ ముగిసిన తర్వాత.. పోలీసు అధికారులకు అంబటి వార్నింగ్

ముఖ్యమంత్రి చంద్రబాబుపై వ్యాఖ్యల కేసులో వేంపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారణ ముగిసిన అనంతరం మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు పోలీసు అధికారులను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుమారు రెండు గంటల పాటు సాగిన ఈ విచారణ తర్వాత, ఆయన మీడియా ముందు తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ పోలీసులకు బహిరంగ హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే కాలంలో మళ్లీ జగన్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేసిన అంబటి... అధికారులకు ఒక సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారుల జాబితా తమ వద్ద ఉందని, సమయం వచ్చినప్పుడు వారందరినీ చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో 92.97 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటుకున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు.





**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 30 (నంది పత్రిక):** 10 వ తరగతి పరీక్షఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 92.97 శాతం ఉత్తీర్ణత తో సత్తా చాటుకున్నారు.రుద్రవరం మండలంలో ఉన్న 10 పాఠశాలల నుండి మొత్తం 427 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా వారిలో 397 మంది ఉత్తీర్ణత సాధించి 92.97 శాతం ఫలితాలను నమోదు చేశారు. ఇందులో బాలురు 208 మంది, బాలికలు 189 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎల్లవతుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె. నాగబాలాజీ 582 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థిని ఎన్. భార్గవి 580 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ఎల్లా వత్తుల ఉన్నత పాఠశాల విద్యార్థి కే పవిత్ర 575 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. ఎపి మోడల్ స్కూల్‌కు చెందిన బి. గౌరి మరియు జడ్పీహెచ్ఎస్ రుద్రవరంకు చెందిన కె. జాస్మిన్ 572 మార్కులతో 4 వ స్థానంలో నిలిచారు. నర్సాపురంలోని సెయింట్ థామస్ మార్తోమా పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఏపీ మోడల్ స్కూల్ (98.89%), ఆలమూరు జడ్పీహెచ్ఎస్ (95.31%), నర్సాపురం జడ్పీహెచ్ఎస్ (94.74%) పాఠశాలలు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా రాణించడంపై విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.



**దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోటపాడు యాలూరు మధ్యలో గల కాశిరెడ్డి నాయన ఆశ్రమం కు ధూపదీప నైవేద్యం అందించిన దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు.**




**సిరివెళ్ల(నంది పత్రిక)..** నరసింహస్వామి జయంతి సందర్భంగా కాశిరెడ్డి నాయన ఆశ్రమం కు దాదాపుగా 3000 విలువగల ధూప దీప నైవేద్యాన్ని అందించడం జరిగిందని దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రతి దేవాలయంలో కూడా నిత్యం దీపారాధన జరగాలని సదుద్దేశంతో ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వారు తెలిపారు.

## ఎస్సై దురుసు ప్రవర్తనపై ఎస్పీకి ఫిర్యాదు: బాధితుడు రామదాసు ఆవేదన



**నందిపత్రిక -ప్యాపీలి** పోలీసు స్టేషన్‌కు పిలిపించి తనను అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, తన ఆత్మగౌరవానికి భంగం కలిగించిన జలదుర్గం ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఊటకొండ గ్రామానికి చెందిన బాధితుడు రామదాసు జిల్లా ఎస్పీకి ప్యాపిలి పోలీస్ స్టేషన్ కు తనిఖీకి వచ్చిన ఎస్పీకు ఫిర్యాదు చేశారు.ఒక కేసు విషయంలో విచారణ నిమిత్తం జలదుర్గం పోలీసులు రామదాసును స్టేషన్‌కు పిలిపించి ఈ క్రమంలో స్టేషన్‌కు వెళ్లిన తనతో ఎస్సై ఎంతో అమర్యాదగా ప్రవర్తించారని రామదాసు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస విచక్షణ లేకుండా అందరి ముందు తనను దుర్భాషలాడారని, మానసిక వేదనకు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ పేరుతో పిలిపించి కించపరిచేలా మాట్లాడటం.అధికార దుర్వినియోగం: సామాన్య పౌరుడని చూడకుండా దౌర్జన్యపూరితంగా వ్యవహరించడం. కారణం లేకుండా దూషించి తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడం. రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఈ విధంగా ప్రవర్తించడంపై రామదాసు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సామాన్యుల పట్ల పోలీసుల వైఖరి మారాలని, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అసభ్యంగా ప్రవర్తించిన సదరు ఎస్సైపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా ఎస్పీని కోరారు.

## పరిశుభ్రతే ప్రధాన ధ్యేయం

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగర పరిశుభ్రతే ధ్యేయంగా పారిశుద్ధ్య సిబ్బంది పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శానిటేషన్ ఇంస్పెక్టర్లు, వాహనాల డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి వార్డుకు ఒక వాహనం కేటాయించడం జరుగుతుందని, పూడికతీత వ్యర్థాలను 24 గంటల్లో తొలగించాలని ఆదేశించారు. అనంతరం అక్కడ శుభ్రం చేయాలని, కంపాక్టర్, ఆటో, ట్రాక్టర్ల్ వాహనాలకు అనువుగా ర్యాంపు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, డిఈ పవన్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అద్వానంగా రహదారులు, ప్రయాణికుల ఇబ్బందులు



**మహానంది ఏప్రిల్ 30 (నంది పత్రిక):-** మహానంది మండలంలో రహదారులు అద్వానంగా తయారయ్యాయి. తిమ్మాపురం - బుక్కాపురం , తిమ్మాపురం - జమాలయ్యా దర్గా నుంచి శ్రీనగరం,తమడపల్లి - నందిపల్లెకి వెళ్లే రహదారులు గుంతల మాయంగా మారాయి.ఈ గుంతల రహదారుల గుండా వెళ్లే ప్రయాణికులు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం గుంతలు లేని రహదారులే లక్ష్యమని చెబుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.

## భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తొలిప్రయత్నంలో అయిదు మంది విద్యార్థులు విజయ కేతనం.

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 30 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం శ్యాం నగర్లో భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తొలి ప్రయత్నంలోనే అయిదు మంది విద్యార్థులు పడవ తరగతి ఫలితాల్లో విజయ కేతనం ఎగురవేశారని పాఠశాల కార్పండెంట్ వై.నాగేశ్వర రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామ్ నగర్లో భారతి ఇంగ్లీష్ మీడియల్ పాఠశాలను ప్రారంభించనున్నారు.ఈ ఏడాది ప్రకటించిన పడవ తరగతి ఫలితాల్లో మా పాఠశాలకు చెందిన భారతి 557,భారత్ 524,అహమ్మద్ అలీ 490, ప్రసన్న కుమారి 482,అనంత కుమార్ 444 మార్కులు సాధించి తొలి ప్రయత్నంలోనే పాఠశాలకు మంచిపేరు తీసుకొచ్చారని అన్నారు.పాఠశాలలో ఇప్పుడిప్పుడే విద్యార్థులు చేరుతున్నారని,విద్యార్థులకు అర్థం అయ్యేవింగా ఉపాధ్యులు బోధిస్తున్నారని అన్నారు.భవిష్యత్తులో మా విద్యార్థులు మరిన్ని మంచి మార్కులతో ప్రభంజనం సృష్టిస్తారన్నారు.పాఠశాల కరస్పాండెంట్ వై నాగేశ్వర రావు,ప్రిన్సిపాల్ అనిత విద్యార్థులను అభినందించారు.

## భక్తజన సందోహం మధ్య ఆది దంపతుల కళ్యాణం

**శిరివెళ్ల :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వెలసినటువంటి శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దంపతుల కళ్యాణం భక్తజన సందోహం మధ్య జరిగింది. ప్రధాన అర్చకులు శ్రీ పి శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో అర్చక బృందం వారిచే శాస్త్రోక్తంగా కనుల విందుగా దేవదేవుని కళ్యాణం నిర్వహించారు చెన్నకేశవ స్వామి కళ్యాణం శుభసందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది ప్రతి కుటుంబం వంటలతో బంధుమిత్రులతోవ్ కలకలలాడుతూ ఉత్సవాలను నిర్వహించారు. వందలాది మంది భక్తులు చెన్నకేశవ స్వామి కళ్యాణ వేడుకలను తిలకించారు. హాజరైన భక్తులకు గ్రామ ప్రజలకు కల్యాణ వేడుకల సందర్భంగా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఆలయ చైర్మన్ కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి, మారినాయుడు మరియు గ్రామ ప్రముఖులు పెద్దల సమక్షంలో ఆలయ అధికారులు ప్రధాన అర్చకులు కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.



# పిడుగుపాటుకు పాడిగేదె మృతి



**నందిపత్రిక -ప్యాపిలి** మండల పరిధిలోని పెద్దపూదేళ్ల గ్రామంలో గురువారం చోటుచేసుకున్న పిడుగుపాటుకు ఓ పాడిగేదె మృతి చెందింది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చాకలి పుల్లన్న రైతు పాడి గేదె వాతావరణం మారి పిడుగులతో కూడిన వర్షం కురిసింది. దురదృష్టవశాత్తు ఒక బర్రెపై పిడుగు పడటంతో అది అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. మిగిలిన రెండు బర్రెలు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాయి. మృతి చెందిన పాడిగేదె విలువ సుమారు 60 వేల రూపాయల వరకు ఉంటుందని బాధితుడు పుల్లన్న కన్నీటి పర్యంతమయ్యాడు. తన జీవనాధారమైన గేదె మరణించడంతో తీరని లోటు వాటిల్లిందని, అంతటి భారీ మొత్తాన్ని నష్టపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. పిడుగుపాటుకు బర్రె మృతి చెందడంతో సంబంధిత అధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి తనకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు పుల్లన్న వేడుకుంటున్నాడు.

# కార్యకర్తలకు అండగా ఉంటా..

## మాజీ ఎమ్మెల్సీ గంగులప్రభాకర్ రెడ్డి



**చాగలమర్రి ఏప్రిల్ 30నంది పత్రిక** వైసీపీ కార్యకర్తలకు వెన్నంటి అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం చాగలమర్రిలోని కేజీఎన్ ఫంక్షన్ హాలులో జరుగుచున్న ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. జగనన్న పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలలో నూటికి నూరు శాతం నెరవేర్చుడం జరిగిందన్నారు. పార్టీ కొరకు కష్టపడిన కార్యకర్తలను తప్పక గుర్తిస్తామన్నారు. గంగుల వెంట వైసిపి రాష్ట్ర మైనారిటీ నాయకుడు షేక్ బాబులాల్, మాజీ సర్పంచ్ పత్తి నారాయణ, నగల పాడు రాముడు, అంకాల్ రెడ్డి, బాబు, సంజీవ రాయుడు, బోర్ వెల్ రమణ తదితరులు ఉన్నారు.

# జూనియర్ ఎన్టీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం



**వెలుగోడు, ఏప్రిల్ 30 (నంది పత్రిక):** జూనియర్ ఎన్టీఆర్ 43వ పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 43 కేంద్రాల్లో 43 రోజుల పాటు రక్తదాన శిబిరాల శ్రేణిలో భాగంగా గురువారం .జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మండల అధ్యక్షుడు ఎస్.ఎమ్ వలి ఆధ్వర్యంలో వెలుగోడు సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో ఈ శిబిరంలో సుమారు 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ ప్రముఖ అతిథులుగా డీడీఓ డాక్టర్ అమూల్య, డాక్టర్ సులోచన హాజరై రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ "ధనదానం కన్నా రక్తదానం మిన్న" అని అలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు.జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ద్వారా అవసరమైన రక్త నిల్వలను పెంచడంలో భాగస్వామ్యం కావడం విశేషం అని అన్నారు. కార్యక్రమంలో సింధు, మూర్తుజావలి స్టాఫ్ నర్స్ తమ సేవలను అందించారు.అలాగే జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకులు ఎస్.ఎమ్ వలి, పవన్, ప్రసాద్, బ్లడ్ అనిల్, లింగేశ్వర్, అరేంద్ర, జంబుల్లయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు. అలాగే మంచి సేవా గుణం కలిగి పదవీకాలంలో ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న హెడ్నర్స్ కే. శోభా కళావతిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఆమె సేవలను ప్రశంసించారు.



# శ్రీ మద్దులేటయ్య క్షేత్రంలో శ్రీ నరసింహా స్వామి జయంతి.

**బేతంచెర్ల ఏప్రిల్, 30 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు శ్రీ నరసింహ స్వామి జన్మ దిన వేడుకలను, ఉప కమిషనర్ & శ్రీ మద్దులేటి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవ స్థానం అర్చక బృందం, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# 12వవేతన సవరణ సంఘాన్ని నియమించాలి... ఏపీటీఎఫ్



**బనగానపల్లి ఏప్రిల్ 30నందిపత్రిక,** ఉపాధ్యాయ ,ఉద్యోగులకు సంబంధించిన 12వ వేతన సవరణ సంఘానికి చైర్మన్ ను తక్షణమే నియమించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎం మధుసూదన్ రావు జిల్లా అధ్యక్షులు బేరి మాధవస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బనగానపల్లె ఎంపీపీ ఎస్ కస్బా పాఠశాల నందు నంద్యాల జిల్లా అధ్యక్షుడు బి. మాధవస్వామి అధ్యక్షతన ఏపీటీఎఫ్ ప్రాంతీయ సమావేశం జరిగినది. ఈ సందర్భంగ మధుసూదన్ రావు, మాధవస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినప్పటికిని ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పూర్తిగా విస్మరించి, ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించకుండా, ఇచ్చిన హామీలను నెరవేర్చుడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 11వ వేతన సవరణ కమిషన్ కాలపరిమితి పూర్తయి 33 నెలలు కావస్తున్న 12వ వేతన సవరణ కమిషన్ చైర్మన్ నియమించకపోవడం వలన ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు ఆర్థిక పరంగా తీవ్ర నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు . పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏ లను ప్రకటించాలని, 11వ పిఆర్సి బకాయిలను, 2018 నుండి పెండింగ్లో ఉన్న డిఏ బకాయిలను, 2022 నుంచి పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఉద్యమించక ముందే 12వ వేతన సవరణ సంఘానికి చైర్మన్ ను నియమించాలని, అలాగే 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జి లింగమయ్య జిల్లా అదనపు కార్యదర్శి మల్లెల పుల్లయ్య ప్రధానోపాధ్యాయులు రామకృష్ణయ్య యాగంటప్ప కే రమేష్ కే బాలరాజు కే శేఖర్ సుబ్బరాయుడు రంగస్వామి పరమేశ్వరుడు నాగ నరసింహ పోలియ నాయక్ సునీల్ సుబ్బారెడ్డి చాంద్బాషా దస్తగిరి ఇమాంబి మరియు బనగానపల్లి, అవుకు, కొలిమిగుండ్ల, బేతంచెర్ల, సంజామల కోయిలకుంట్ల ,ఉయ్యాలవాడ మండలాలకు సంబంధించిన ఏపీటీఎఫ్ కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సర్వ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో ఘనంగా జయంతి ఉత్సవం..

## ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.





**శిరివెళ్ల :(నంది పత్రిక)** నంద్యాల బిఒంగోలు జాతీయ రహదారిలో అభయరన్యం లో క్షేత్రం చుట్టూ ఎత్తైన కొండలు, ఆహ్లాదాన్ని పంచే పచ్చని చెట్లు, జూలవారే జలపాతాలు, ప్రకృతి జంతువుల ప్రేమికులను కలపచేసే నల్లమల అడవి అందాల మధ్య నల్లమల అడవిలో గల మహాదేవపురం గ్రామ పొలిమేరలో వెలసిన శ్రీ లక్ష్మీ సర్వ నరసింహ స్వామి ఆలయంలో నృసింహ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి సందర్భంగా సర్వ లక్ష్మీ నరసింహ స్వామి నీ ప్రత్యేక రకరకాల రంగులతో కూడిన పుష్పాలతో, వివిధ రకాల పండ్లతో నరసింహస్వామిని అలంకరించారు.అనంతరం ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర, డి.చిన్న , దేవస్థాన నిర్వాహకులను వేద పండితులైన సర్వ నరసింహస్వామి ఆలయ పూజారి రంగనాయకులు, పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వదించారు.జయంతి సందర్భంగా ఉదయం నుంచి అభిషేకాలు, కుంకుమ అర్చనాలు, నిర్వహించి స్వామివారికి మహా మంగళహారతి, తీర్థ ప్రసాదం పంపిణీ చేపట్టారు .వివిధ రాష్ట్రాల నుండి, జిల్లాల నుండి గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై ప్రశాంతతను, సుఖ శాంతులను, ఐశ్వర్య కోసం నరసింహ స్వామి నీ దర్శించుకున్నారు. దేవాదాయ పరిసరాలు, పారిశుధ్యం, తాగునీరు, భక్తులకు సదుపాయాలు వంటి ఏర్పాటు చేపట్టి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవం కన్నుల పండువగ కొనసాగింది.

# డిపాల్ స్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత.

**వెలుగోడు ఏప్రిల్ 30 నంది పత్రిక:**వెలుగోడు మండలం లో పదవ తరగతి పరీక్షల్లో డిపాల్ హైస్కూల్ నూరు శాతం ఫలితాలు సాధించి అందరి ప్రశంసలు పొందారు.మండల విద్యాశా ఖాధికారి బ్రహ్మం నాయక్ పదవ తరగతి ఫలితాలను గురువారం వెల్లడించారు. డిపాల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 77 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 77 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇదే పాఠశాల కు చెందిన హరిణి అనే విద్యార్థిని 596 మార్కులు సాధించి మండలం టాపర్ గా నిలిచింది. మాధవరం జెడ్పి హైస్కూల్ విద్యార్థులు 9 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొంది, నూరు శాతం ఫలితాలు సాధించారు. మేఘన అనే విద్యార్థిని 521 మార్కులతో పాఠశాల టాపర్ గా నిలిచింది. వేల్పనూరు జెడ్పి హైస్కూల్ నందు 52 మంది విద్యార్థులకు గాను , 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొంది 98.8శాతం సాధించారు. పవన్ కుమార్ 577మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచారు.రేగడగూడూరు జెడ్పి హైస్కూల్ నందు 47 విద్యార్థులకు గాను , 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొంది, 96 శాతం సాధించారు. రాణి అనే విద్యార్థిని 554 మార్కులతో పాఠశాల టాపర్ గా నిలిచింది.అబ్దుల్లాపురం జెడ్పి హైస్కూల్ నందు 16మంది విద్యార్థులకు గాను 15మంది ఉత్తీర్ణత పొంది , 94 శాతం సాధించారు. సునీల్ అనే విద్యార్థి 506మార్కులతో పాఠశాల టాపర్ గా నిలిచాడు. వెలుగోడు జెడ్పి హైస్కూల్ నందు 194 మంది తెలుగు మరియు ఉర్దూ విద్యార్థులకు గాను , 144 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొంది, 74.2 శాతం సాధించారని హెడ్ మాస్టర్ పేర్కొన్నారు. 568 మార్కులతో సుహానా అల్పిసా అనే విద్యార్థిని పాఠశాల టాపర్ గా నిలిచారు.మోడల్ హైస్కూల్ నందు 92 మంది విద్యార్థులకు గాను , 85 మంది ఉత్తీర్ణత పొంది , 92.3 శాతం సాధించారు. ఆత్మకూరు చరిత 586 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ నళిని తెలిపారు. లిటిల్ ఏంజిల్స్ పాఠశాల నందు 55 మంది విద్యార్థులకు గాను 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొంది , 93శాతం సాధించారు. 591మార్కులతో సుహానా శిరీన్ అనే విద్యార్థిని మండలం లో తృతీయ టాపర్ గా నిలిచినట్లు కరస్పాండెంట్ ఇమ్మానియేల్ తెలిపారు.కస్తూరిభా బాలికల పాఠశాల లో 38 మంది బాలికలకు గాను , 30 మంది ఉత్తీర్ణత పొంది, 79 శాతం సాధించారు.థెరిసా హైస్కూల్ నందు 12 మంది విద్యార్థులకు గాను 10 మంది ఉత్తీర్ణత పొంది , 84 శాతం సాధించారు. 592 మార్కులతో వీరనాగసాయి మండలం లో ద్వితీయ టాపర్ గా నిలిచాడు.

# ప్రజా సమస్యల పై గలమెత్తడంలో ప్రజా సంఘాలది నిర్వీరామ పోరాటం

## ప్రజాసంఘాలకు మైకు మరియు ఎలక్ట్రానిక్ పరికరాలు అందజేసిన ఏఎస్సై



**కోవెలకుంట్ల ఏప్రిల్ 30 నందిపత్రిక** కోయిలకుంట్ల మండల పరిధిలో ప్రజా సమస్య లపై ఉద్యమాలు నిర్వహిస్తున్న ప్రజా సంఘాలది నిర్వీరామ పోరాటమని కోవెలకుంట్ల ఎ ఎస్సై ఓబులేసు అన్నారు. గురువారం ఆయన ప్రజా సంఘాల నాయకత్వానికి మైకు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఆయనను ప అభినందించారు. ప్రజా సంఘాల నాయకులు నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గళం విప్పాలని ఆయన ఈ సందర్భంగా నాయకత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బందెల ఓబులేసు, నవీన్, దండు రామసుబ్బయ్య పాల్గొన్నారు.

# కళ్యాణం...కమనీయుం

## -శాస్త్రోక్తంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో వెలసిన శివాలయంలో ఈశ్వరస్వామి తిరునాల్ల సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కమణీయంగా జరిగింది. బుధవారం అర్ధరాత్రి 12:30 గంటల శుభముహుర్తాన శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం శాస్త్ర్మోంగా ఆలయ పురోహితులు లాల బహదూర్ శాస్త్రి నిర్వహించారు. ముందుగా ఉత్సవ మూర్తులకు నూతన వస్త్రాలంకరణ చేసి, పూలమాలలు వేసి, పెండ్లి పీఠలపై వేయించింప చేశారు. పురోహితులు శుభముహుర్తాన వేధమంత్రోశ్చరణల నడుమ జీలకర్ర, బియ్యం కార్యక్రమం చేసిన తర్వాత మంగళ్యధారణ కార్యక్రమం చేయండంతో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా ముగిసింది. ఈ కల్యాణ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్థులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పది ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన ఉషోదయ హై స్కూల్




**శిరివెళ్ల (నంది పత్రిక) :** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో ఉన్నటువంటి ఉషోదయ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రభంజనం సృష్టించారు. గ్రామీణ స్థాయిలో విద్యను అభ్యసిస్తూ రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయ దంకా మోగించారు. 202526 విద్యాసంవత్సరానికి నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఉషోదయ హై స్కూల్ చైర్మన్ సురేంద్రరెడ్డి, కరస్పాండెంట్ ఉషారాణి దంపతులు తెలియజేశారు. అమృత వర్షిని 590, పెసరాయ్ దానియా 581, సురేఖ 581, ధన శ్రీ నందన 575 రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులు సాధించినట్లు తెలియజేశారు.ఈ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన విద్యార్థులు,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు సురేంద్ర రెడ్డి ఉషారాణి దంపతులు అభినందనలు తెలిపారు. ఉత్తమ విద్య అత్యుత్తమ బోధన,ప్రత్యేక ప్రాక్టీస్ పరీక్షలు,క్రమశిక్షణా ఆహ్లాదకర వాతావరణం ప్రధాన కారణమని ఎస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు మరింత శ్రమిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# సీఐటీయు ఎర్రటి తోరణాలతో మేడేకు ముస్తాబైన బేతంచెర్ల.



**బేతంచెర్ల ఏప్రిల్ 30 ( నంది పత్రిక ).** ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే దినోత్సవమును పురస్కరించుకొని బేతంచెర్ల పట్టణం మరియు గ్రామాలలో సిఐటియు ఎర్ర తోరణాలతో ముస్తాబయ్యింది.మేడే సందర్భంగా సీఐటీయు అనుబంధ కార్మిక సంఘాల కార్మికులతో,బేతంచర్ల పాత బస్టాండ్ నుండి సిఐటియు ఆఫీసు వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తారు.బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ ఆవరణమునందు, భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామన్న విచ్చేయుచున్నారు అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య తెలిపారు. సిఐటియు అనుబంధ సంఘాలైన లారీ వర్కర్స్, హమాలి వర్కర్స్, బిల్డింగ్ వర్కర్స్, ఆటో వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్, తదితర కార్మిక రంగాల సభ్యులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి మేడే బహిరంగ సభలు జయప్రదం చేయవలసిందిగా కోరమైనది.

## బేతంచెర్ల పిఎస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్



**బేతంచెర్ల ఏప్రిల్30 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) సునీల్ షొరాణ్ ఐపీఎస్ గురువారం నాడు ఆకస్మాత్తుగా బేతంచెర్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, రికార్డులను మరియు పోలీస్ సిబ్బంది పనితీరును ఆయన నిశితంగా పరిశీలించి, నేరస్తులను త్వరితగతిన గుర్తించేందుకు వినియోగిస్తున్న ఫింగర్ ప్రింట్ డివైజ్ పనితీరును ఎస్పీ స్వయంగా పరిశీలించారు. సాంకేతికతను అందిపుచ్చుకుని నేర నియంత్రణలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించి, ప్రమాదాల నియంత్రణకు గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలన్నారు.పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించి అక్కడ ఉన్న తాజా పరిస్థితులు పోలీసుల పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు."శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకూడదు. ప్రతి ఒక్క అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి, నేరరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలన్నారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డోన్ డిఎస్పి శ్రీనివాస్, బేతంచెర్ల సిఐ వెంకటేశ్వరరావు ఎస్ఐ రమేష్ బాబు,పోలీసులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విజయకేతనం





**జూపాడుబంగ్లా :ఏప్రిల్ :30: (నంది పత్రిక)** మండలంలోని ఏపీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సరోజన గౌడ్ 590 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. సి. మోక్షేస్వరి 582 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. షేక్ మహమ్మద్ షాద్581 మార్కులు సాధించారు.14 మంది విద్యార్థులు550 మార్కులు సాధించారు. 95 మంది విద్యార్థులు హాజరు కాగా 91 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## బేతంచెర్ల మండల ఎపి మోడల్ స్కూల్ టెన్త్ క్లాస్ విద్యార్థుల ప్రతిభ.



**బేతంచెర్ల ఏప్రిల్ 30 ( నంది పత్రిక ).** నిన్న విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక ఏపీ మోడల్ స్కూల్ (గోరుమానుకొండ గ్రామము దగ్గర) విద్యార్థులు మంచి ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ టీ.మరియా దాస్ తెలియజేశారు. జి.సుచిత్ర 562 మార్కులు,కే.నికిత వర్ష 557 మార్కులు, బి.మధులత 556 మార్కులతో పాఠశాల ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించారని తెలియజేశారు, మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులందరినీ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

## విత్తనాల షాప్ మరియు కోల్డ్ స్టోరేజ్ గోడౌన్స్ లను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు.



**నందికొట్కూరు ఏప్రిల్ 30( నంది పత్రిక )** నందికొట్కుబ మండలంలోని విత్తనాల షాపులను, మరియు కోల్డ్ స్టోరేజ్ గోడౌన్లను గురువారం ఏడిఏ వెంకటేశ్వర్లు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం గిరీష్ లు మండల వ్యవసాయ అధికారి షేక్షావలి తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. శ్రీ చక్ర గోల్డ్ స్టోరేజ్ నందు పత్తి విత్తనాలు, హెచ్టి రైట్ కొరకు పత్తి విత్తనాలను పరీక్షా నిర్వహించారు. అంతేకాకుండా నిర్వహణ రిజిస్టర్ అయిన స్టాక్ మరియు ఇన్వైస్లు, స్పోర్ట్స్ ఆఫ్ సర్టిఫికెట్లను పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఏడిఏ వెంకటేశ్వర్లు, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం గిరీష్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాల ఏర్పాట్లు.

**కేసముద్రం, ఏప్రిల్ 30(నంది పత్రిక):** నేడు నిర్వహించనున్న మే డే ఉత్సవాల సందర్భంగా గురువారం కల్వల గ్రామంతో పాటు కేసముద్రం మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద, కల్వల గ్రామంలో గల మేడే గద్దెలను ముస్తాబు చేశారు. 140 వ మేడే ను జిల్లాలోని అన్ని గ్రామాల్లో కార్మికులు ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు చెక్కల కట్టయ్య, సిపిఎం నాయకులు మోడెం వెంకటేశ్వర్లు, కోశాధికారి కూన మల్లేశం, కుమార్, ఎస్.వెంకన్న, చిలుకూరి శశి తదితరులు పాల్గొన్నారు.



## వెనుకబడిన వర్గాల బాలికల చదువుకు బంగారు బాటలు వేస్తున్న... కేజీబివి :

### ప్రతిభకు పట్టం కడుతున్న కేజీబీవీ విద్యార్థినిలు... పదిలో స్కూల్ టాపర్ టీ .మస్తానమ్మ 584: 17 మంది విద్యార్థినిలకు 500 మార్కులు పై మాటే...... 100% పాస్......





**మద్రిపాడు ఏప్రిల్ 30నంది పత్రిక:** ప్రభుత్వ పాఠశాలలకు సరిజోడి గా ప్రవేటు విద్యాలయాలకు దీటుగా మోడల్ స్కూల్ మాదిరి గా ప్రతిభకు పట్టం కడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితలలో -100% ఉత్తీర్ణతతో 40/40 మంది మద్రిపాడు కేజీబీవీ విద్యార్థినిలువిజయభావుటా ఎగురవేసారు ...సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన బాలికలకు ప్రత్యేకంగా నాణ్యమైన ఉచిత విద్య అందించడానికి ప్రధాన ఉద్దేశ్యం గా ఏర్పాటు చేసిన మద్రిపాడు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ప్రిన్సిపాల్ సిహెచ్ లక్ష్మిదేవి సారథ్యంలో , టీచర్లు సమిష్ట కృషి,క్రమశిక్షణ విద్యా సంస్థలో బోధన, విలువలు మరియు ప్రవర్తనా నియమావళిని విద్యార్థినిలలో పెంపొందించి ఉత్తమ బోధన, నాణ్యమైన విద్య,అందిస్తూ సమయపాలన పాటిస్తూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు రాబట్టారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యార్థినులు 2026 సం.పదవ తరగతి లో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ సత్తా చాటారు. పాఠశాలలో మొత్తం పదవ తరగతి విద్యార్థినిలు 40 మంది కాగా అందరు పరీక్షకు హాజరై 100% ఉత్తీర్ణత సాధించారు టీ .మస్తానమ్మ 584/600, సాధించి పాఠశాలలో మొదటి స్థానం కాగా పి .మహిత 581/600 రెండవ స్థానం ఎం.మేరీ 579/600 మూడవ స్థానంలో నిలిచారు. 17 మంది విద్యార్థినిలు 500 కు పైగా మార్కులు సాందించడం గమనార్హం.నిరుపేద, గ్రామీణ నేపథ్యం నుండి వచ్చినప్పటికీ, నాణ్యమైన విద్యను అందిపుచ్చుకుని ఉన్నత మార్కులు సాధించడంతో తల్లి దండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఆర్థికంగా వెనుకబడిన వర్గాల బాలికల చదువుకు ఈ పాఠశాలలు బంగారు బాటలు వేస్తున్నాయని పలువురు ప్రశంసిస్తున్నారు.

## పోరుమామిళ్లలో విద్యా విజయం 591 మార్కులతో నాగ చైతన్య రెడ్డి మండల టాపర్, శ్రీ వెంగమాంబ స్కూల్ ఘన విజయం



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 30 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకటించిన 2026 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పోరుమామిళ్ల మండలానికి చెందిన శ్రీ వెంగమాంబ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయ ప్రభంజనం సృష్టించారు.ఈ ఫలితాల్లో భాగంగా, విద్యార్థి మందిరెడ్డి నాగ చైతన్య రెడ్డి 600లో 591 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చాడు.

**అలాగే ఇతర ప్రతిభావంతులైన విద్యార్థులు:**

ఎస్. షమీర 589 మార్కులు
ఆర్. హర్షవర్ధన్ 586 మార్కులు
జి . రాజ పూజిత 584 మార్కులు
ఎన్. అనూష 581 మార్కులు
ఎస్.కె . అమీద్ భాష 580 మార్కులు ఇకపోతే,

పాఠశాల నుంచి 550 పైగా మార్కులు సాధించిన 20 మంది, 500 పైగా మార్కులు సాధించిన 23 మంది విద్యార్థులు ఉండడం విశేషం.ఈ విజయానికి మరింత ప్రత్యేకత ఏమిటంటే, ఈ విద్యార్థులందరూ సాధారణ కుటుంబాల నుంచి రావడం.నాగ చైతన్య రెడ్డి తండ్రి ఒక షాపులో గుమాస్తాషమీర తండ్రి కూరగాయల వ్యాపారి

హర్షవర్ధన్ తండ్రి ్రా+ నిర్వాహకుడు

అనూష తండ్రి రైతు

అమీద్ భాష తండ్రి వెల్డర్ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గుర్రం పుల్లప నాయుడు, ప్రిన్సిపాల్ గుర్రం దిలీప్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ నాగ లింగేశ్వర రెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయాన్ని సాధించవచ్చని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయని తెలిపారు.

## పశుసంవర్ధక రంగానికి నూతన దిశా నిర్దేశం

**- "పశుసంవర్థక మార్గదర్శిని" ఈ - మేగజైన్‌తో రైతులకు శాస్త్రీయ మార్గనిర్దేశం**
**- పాడి పశువుల నుంచి కోట్ల ఆర్థిక వృద్ధి**
**- రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు**
**- ప్రతి ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అమరావతిబ్యూరో చీఫ్ , ఏప్రిల్ 30:నంది పత్రిక** రాష్ట్రంలో పశుసంవర్ధక రంగ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలనే ఉద్దేశంతో "పశుసంవర్ధక మార్గదర్శిని" ఈ-మేగజైన్‌ను రాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది రైతులు పాడి పశువులు, సన్న జీవాలు, నాటు కోళ్ల పెంపకంతో అనుబంధం కలిగి ఉన్నారని తెలిపారు. 202526 సంవత్సరానికి పశుసంవర్ధక శాఖ ద్వారా రూ.1,76,151 కోట్ల స్థూల విలువ వృద్ధి నమోదవడం ఈ రంగ ప్రాధాన్యతను స్పష్టంగా చూపుతోందన్నారు. అయినప్పటికీ సంప్రదాయ యాజమాన్య పద్ధతులు, కూలీల కొరత, పశుగ్రాసాల లోపం, పెరుగుతున్న దాణా ఖర్చులు వంటి సమస్యల కారణంగా ఆశించిన స్థాయి వృద్ధి సాధ్యంకావడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత శాస్త్ర సాంకేతిక రంగాల వైపు మొగ్గు చూపుతున్నప్పటికీ, అదే సమయంలో పశుసంవర్ధక రంగాన్ని వాణిజ్య సరళిలో అభివృద్ధి చేసుకునే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. పాడి పశువులు, జీవాలు, నాటు కోళ్లు, పందుల పెంపకం వంటి రంగాల్లో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.విశాఖపట్నంలోని రాష్ట్ర పశుగణ యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల వ్యవస్థాపక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 1500 మంది శిక్షణ పొందగా, అందులో సుమారు 200 మంది రైతులు వాణిజ్యపరంగా లాభసాటిగా పశుసంవర్ధక కార్యకలాపాలను విజయవంతంగా ప్రారంభించినట్లు వెల్లడించారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన "పశుసంవర్ధక మార్గదర్శిని" ఈ-మేగజైన్‌ను ఏప్రిల్ నెల నుండి "స్మైల్" వెబ్‌సైట్‌తో పాటు రిలయన్స్ ఫౌండేషన్ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ మేగజైన్‌లో పశు ఆరోగ్యం, పునరుత్పత్తి, పోషణ, యాజమాన్యం, మార్కెటింగ్, ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై సమగ్ర సమాచారం, విజయగాథలు, నిపుణుల సూచనలు, రైతుల సందేహాలకు సమాధానాలు అందించబడతాయని చెప్పారు. అలాగే, గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్న పశుసంవర్ధక సహాయకులు, గోపాల మిత్రులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చేరవేయడంలో కూడా ఈ-మేగజైన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పశు సంవర్ధక రంగాన్ని సేంద్రియ, వాణిజ్య పద్ధతుల్లో అభివృద్ధి చేస్తే ఒక్క ఎకరం నుంచి సంవత్సరానికి రూ.5-6 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశముందని మంత్రి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించినట్లుగా ప్రతి ఇంటిలో ఒక ఎంట్రప్రెన్యూర్ ఏర్పడి, వ్యక్తిగత అభివృద్ధితో పాటు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ డా.వై. సింహాచలం, జాయింట్ డైరెక్టర్ డా. బైరాగి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో మే 1న 2,21,843 లక్షల మంది లబ్ధిదారులకు రూ.96.23 కోట్ల సామాజిక పింఛన్ల పంపిణీ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 30నంది పత్రిక** జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా మే 1వ తేదీన విస్తృత స్థాయిలో పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మొత్తం 2,21,843 మంది లబ్ధిదారులకు రూ.96.23 కోట్ల విలువైన సామాజిక పింఛన్లను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పథకం కింద ప్రతినెల మాదిరిగానే ఈసారి కూడా పింఛన్లను సమయానికి అందించేందుకు సచివాలయం సిబ్బందికి అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మే 1వ తేదీ ఉదయం నుంచే సచివాలయం సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా పింఛన్లు అందజేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మండలాలు మరియు పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మొత్తం రూ.96,23,07,500 నిధులను పంపిణీకి సిద్ధం చేసి, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు. పింఛన్ల పంపిణీ బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బంది లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, గౌరవంతో పింఛన్లు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు. పంపిణీ సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రతి లబ్ధిదారునికి పింఛన్ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.



## మాజీ ముఖ్యమంత్రి నాదెల్ల భాస్కర్ రావు గారికి నివాళులు అర్పించిన అడుసుమల్లి సుబ్బారావు.




**శిరివెళ్ల (నంది పత్రిక):-** సిరివెళ్ల మండల పరిధిలోని రాజానగరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు అడుసుమల్లి సుబ్బారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు దివంగత నాదెండ్ల భాస్కర్ రావు గారికి ఘనంగా నివాళులర్పించారు. దశదినకర్మ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెళ్ల మహోహర్ గారి స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడుసుమల్లి సుబ్బారావు పాల్గొన్నారు. హైదరాబాదులోని నాదెళ్ల మనోహర్ గారి స్వగృహంలో దివంగత ముఖ్యమంత్రివర్యులు నాదెండ్ల భాస్కర్ రావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అడుసుమల్లి వెంట పలువురు టిడిపి నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో అలసత్వం వహిస్తే చర్యలు : కమిషనర్ వెంకట్ రామిరెడ్డి.



**నందికొట్కూరు ఏప్రిల్ 30( నంది పత్రిక)** పింఛన్ల పంపిణీ మరియు జన గణన పై గురువారం మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పింఛన్ల లబ్ధిదారుల గృహాల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేయాలని, పెన్షన్లను అందజేయడంలో అలసత్వం వహిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మేనేజర్ సృహు లత , టీపిఓ రంగస్వామి మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రూ.30,000 కోట్ల ఆస్తి వివాదం.. కరిష్మా కపూర్ పిల్లలకు ఊరట!

నటి కరిష్మా కపూర్ మాజీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త, దివంగత సంజయ్ కపూర్‌కు చెందిన రూ.30,000 కోట్ల వారసత్వ ఆస్తి వివాదంలో ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సంజయ్ కపూర్ ఆస్తులను విక్రయించకుండా వాటిని పరిరక్షించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఆయన మూడో భార్య ప్రియా సచ్‌దేవ్ కపూర్‌ను ఆస్తులు అమ్మకుండా, బ్యాంకు ఖాతాలను నిర్వహించకుండా నిలువరిస్తూ ఇంజంక్షన్ ఆర్డర్ మంజూరు చేసింది. సంజయ్ కపూర్‌కు ఆయన రెండో భార్య కరిష్మా కపూర్ ద్వారా కలిగిన సంతానం కియాన్, సమైరాలు ఈ కేసును దాఖలు చేశారు. తమ తండ్రి మరణానంతరం ఆయన మూడో భార్య ప్రియా సచ్‌దేవ్ ఒక నకిలీ వీలునామాను సృష్టించారని వారు ఆరోపించారు. అంతేగాక కోర్టుకు సమర్పించిన ఆస్తుల జాబితా అసంపూర్ణంగా ఉందని, పోలో క్రీడకు ఉపయోగించే ఖరీదైన గుర్రాలు, రోలెక్స్ వంటి విలాసవంతమైన వాచీలను అందులో చేర్చలేదని తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. కపూర్ కుటుంబానికి చెందిన అనేక స్థిరాస్తులు, అత్యంత విలువైన పెయింటింగ్స్‌ను కూడా ప్రియా కపూర్ దాఖలు చేసిన జాబితాలో చూపలేదని కోర్టు దృష్టికి తెచ్చారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఏ, నాయకులు





**కేసముద్రం, ఏప్రిల్ 30(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపల్ పరిధిలోని సంతోష్ నగర్ కాలనీకి చెందిన సిపిఐ ఎంఎల్ నాయకులు శివారపు మమత-శ్రీధర్ ల కుమార్తె నందిని వివాహం గురువారం భరత్ తో హరిహర గార్డెన్ లో జరగగా, ఈ వివాహ మహోత్సవ వేడుకలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అల్లం రమ నాగేశ్వర్ రావు, కేసముద్రం మండల నాయకులు మర్రి రంగారావు, అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ లు తరాల వీరేష్, ధరావత్ కిషోర్, బానోత్ విజయ, నాయకులు నీలం దుర్గేష్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, బండారు వెంకన్న, కదిర సురేందర్, ముదిగిరి సాంబయ్య, గుగులోత్ వీరు నాయక్, తరాల సుధాకర్, గోపాల మల్లారెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని, వధూవరులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి అక్షంతలు వేసి ఆశీర్వదించారు.

## ఆదర్శ కళా ప్రియా యూత్ నూతన కమిటీ ఎన్నిక.

### అధ్యక్షుడిగా దండు శ్రీనివాస్.



**కేసముద్రం, ఏప్రిల్ 30(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపల్ పరిధిలోని అమీనాపురం గ్రామంలో గత 35 సంవత్సరములుగా వివిధ సామాజిక కార్యక్రమాలతో ప్రజలకు సేవ అందిస్తూ, సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజల మెప్పు పొందుతూ వస్తున్న ఆదర్శ కళా ప్రియ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా దండు శ్రీనివాస్ మరొక్కసారి ఏకగ్రీవంగా ఎన్నికవగా, జనరల్ సెక్రటరీగా మంద భాస్కర్, కోశాధికారిగా ఇనుముల కరుణాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆదర్శ కళ ప్రియా యూత్ వ్యవస్థాపక సభ్యులు, మహబూబాబాద్ టౌన్ ఎస్ఐ ఉల్లి రాముల సూర్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువత సన్మార్గంలో నడుస్తూ దురాలవాట్లకు గురవకుండా మంచి మార్గంలో పయనించాలని సభ్యులను కోరారు. భవిష్యత్తులో గ్రామంలో నాయకత్వ లక్షణాలు కలగాలంటే యువతే దానికి స్ఫూర్తి అని అన్నారు. యువత సకల కళ నైపుణ్యంతో విద్యాభివృద్ధిలో, క్రీడా రంగంలో నైపుణ్యం కలిగి కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సీనియర్ నాయకులు వేల్పుగొండ ఆనంద్, జన్ను కట్టయ్య, దండు యాకయ్య, పందుల ఆనందం, సామనపల్లి దేవానందం, గడిపెల్లి యాకయ్య, దండు సురేందర్, కుక్కమూడి యాకయ్య, సింగారపు ప్రభాకర్, సోమారపు శ్రీరాములు, గడిపెల్లి వెంకటే కన్న, వడ్లకొండ కిషోర్ కుమార్, పులిపాక పవన్, సామర్లపల్లి యాకయ్య, దండు బాబు, జన్ను చంటి భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ డిఎస్పీని కలిసిన టిడిపి నేత అడుసుమల్లీ సుబ్బారావు



**శిరివెళ్ల (నంది పత్రిక)** :- సిరివెళ్ల మండల పరిధిలోని రాజనగరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు అడుసుమల్లి సుబ్బారావు ఆళ్లగడ్డ డి.ఎస్.పి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అడుసుమల్లి సుబ్బారావు వ్యక్తిగతంగా పరిచయం చేసుకొని శాంతి భద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యతగా పోలీస్ శాఖకు ఎల్లవేళలా సహకరిస్తామని తెలియజేశారు. ముందుగా ఆళ్లగడ్డ డిఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ శ్రీనివాసరావుకు పూల బోకే అందించి పరిచయం చేసుకున్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన కోటా ఉన్నత పాఠశాల విద్యార్థులు

### పాఠశాలకు గర్వకారణంగా నిలిచిన విద్యార్థులకు అభినందనలు ప్రధానోపాధ్యాయురాలు కౌసల్యా బాయి




**నందికొట్కూరు ఏప్రిల్ 30(నంది పత్రిక )**

పట్టణం లోని స్థానిక బైరెడ్డి నగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోట నందు 2025-2026 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.09 మంది విద్యార్థులు 500 మార్కులను అధిగమించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్యా బాయి తెలిపారు. సాత్విక 557, రామేశ్వరి 557, సాయి హారిక 553, సమీర్ బాషా 545,వెంకటేష్ 544,ముకేష్ ఆచారి 540 రేవతి 533,సాయి చరణ్ 517,అభిలాష్ - 501 మార్కులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.మొత్తంగా 50 మంది విద్యార్థులు(31 బాలురు 19 మంది బాలికలు) పరీక్షలకు హాజరుఅవ్వగా 33 మంది విద్యార్థులు (బాలురు 15 మంది బాలికలు18 మంది) ఉత్తీర్ణత సాధించి పాఠశాల ఫలితాల్లో 66% సాధించింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ వారిచే ఏర్పాటు చేయబడిన 100 రోజుల ప్రణాళిక ఫలితాల సాధనకు ఎంతో ఉపయోగపడిందని అలాగే ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఎంతో కష్టపడి విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను,ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లి తండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్యా బాయి , పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లాలో పేదల గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

### భీమవరం పట్టణ పరిధిలోని పంపులు చెరువు లే అవుట్ నందు అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఒక కోటి రూపాయలు మంజూరు.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 30నంది పత్రిక** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణాల ప్రగతిపై గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఏఈలు, డీఈలు, కాంట్రాక్టర్లతో మండలాల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 50,797 గృహాల నిర్మాణం లక్ష్యంగా ఉండగా, ఇప్పటివరకు 36,362 గృహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇంకా 14,490 గృహాల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉందన్నారు. గృహ నిర్మాణాల పనులను వేగవంతం చేయడంలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. గత సమీక్ష సమావేశం నుంచి ఇప్పటి వరకు కేవలం 157 గృహాలు మాత్రమే పూర్తి కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, మిగిలిన గృహాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భీమవరం మున్సిపల్ పరిధిలోని పంపులచెరువు లేఔట్‌లో రూ.7 లక్షల వ్యయంతో పైప్‌లైన్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే అక్కడి అంతర్గత రహదారుల నిర్మాణానికి రూ.1 కోటి మంజూరు చేయబడినట్లు పేర్కొన్నారు. ఆప్షన్-3 గృహ నిర్మాణాల కింద 6,742 గృహాలు పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 1,250 గృహాలు మాత్రమే పూర్తయ్యాయని వెల్లడించారు. మిగిలిన గృహాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే సమీక్ష సమావేశం నాటికి గృహ నిర్మాణాల పురోగతిలో స్పష్టమైన మెరుగుదల కనిపించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖాధికారి జి. పిచ్చయ్య, జిల్లాలోని డీఈలు, ఏఈలు, గృహ నిర్మాణ కాంట్రాక్టర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మే 1నుండి 30వరకు జరగనున్న గృహ గణన సర్వేలో ప్రతి ఒక్కరూ ఎన్యుమరేటర్లకు పూర్తి సహకారం అందించాలిలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంబ్యూరో చీఫ్ ఏప్రిల్ 30, నంది పత్రిక**

దేశవ్యాప్తంగా తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతున్న జనగణన2027 కార్యక్రమం తొలి దశలో భాగంగా మే 1 నుండి 30 వరకు జరగనున్న గృహ గణన సర్వేలో ప్రతి ఒక్కరూ ఎన్యుమరేటర్లకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జనగణన అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీటి సరఫరా వంటి పలు కీలక అంశాలపై సంబంధిత శాఖాధికారులతో కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జిల్లాలో ఇటీవల డీజిల్, పెట్రోలు సరఫరాలో తాత్కాలికంగా ఎదురైన ఇబ్బందులను అధిగమించి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడంలో క్షేత్రస్థాయిలో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. జనగణన 2027 కార్యక్రమం వివరాలను వెల్లడిస్తూ, మే 1 నుండి 30 వరకు గృహ గణన సర్వే నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 22 వేల మంది స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకున్నారని వెల్లడించారు. గృహ గణనలో భాగంగా ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు సేకరిస్తారని, ప్రజలు సరైన సమాచారం ఇవ్వాలని సూచించారు. దేశ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు జనగణన కీలకమైన ఆధారం కావడంతో, ఈ ప్రక్రియలో ప్రతి పౌరుడి సహకారం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు సేకరించే సమాచారాన్ని ఎటువంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. గణన సమయంలో సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే చార్జ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. చార్జ్ ఆఫీసర్లు కేవలం ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల పనితీరును పర్యవేక్షించడమే కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు ముందుండాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డిపిఓ వై.దోసి రెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కె.సి.హెచ్. అప్పారావు, ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల పనుల పురోగతిపై గూగుల్ మీట్ ద్వారా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరంబ్యూరో చీఫ్ ఏప్రిల్ 30,నంది పత్రిక** రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు శాఖల వారీగా చేపడుతున్న పనుల ప్రగతి, సంబంధిత ఫోటోలు, అంచనా వ్యయ వివరాలను నిరంతరం పుష్కర ప్రత్యేక పోర్టల్‌లో నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారులిశ్రీ గోదావరి పుష్కరాల పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్ రువారం గూగుల్ మీట్ ద్వారా వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మున్సిపాలిటీ, ఆర్టీసీ, అగ్నిమాపక, పోలీస్, మత్స్యశాఖ, రహదారులు మరియు భవనాల శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రతి శాఖ తమ పరిధిలో జరుగుతున్న పనుల పూర్తి వివరాలను, వాటి అంచనా వ్యయాలను, ప్రస్తుత పురోగతిని ఖచ్చితత్వంతో పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎటువంటి లోపాలు లేకుండా సమగ్ర సమాచారం అప్‌లోడ్ చేయడం ద్వారా పనుల పర్యవేక్షణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. గూగుల్ మ్యాప్స్‌లో కేఎంఎల్ ఫైల్స్ వినియోగంతో రహదారుల నిర్మాణం, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్ల ఏర్పాట్లు వంటి అన్ని పనులను ఒకే ఫైల్‌లో సమగ్రంగా చూపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల సంబంధిత శాఖల మధ్య సమన్వయం మెరుగుపడి పనుల వేగం పెరుగుతుందని తెలిపారు. పనుల పురోగతికి సంబంధించిన ఫోటోలు, నివేదికలను నిరంతరం పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని, ఎటువంటి సాంకేతిక సమస్యలు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పనుల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ఎం.సన్యాసిరావు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలోపీఎం సూర్య ఘర్ పథకాన్ని నిర్దేశించిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలి



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరంబ్యూరో చీఫ్ : ఏప్రిల్ 30నంది పత్రిక** .జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి, నిర్దేశించిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యుత్ శాఖ అధికారులకు గట్టిగా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గురువారం గూగుల్ మీట్ ద్వారా పథకం పురోగతిపై సెక్షన్ల వారీగా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సోలార్ పవర్ యూనిట్ల స్థాపనలో సెక్షన్ల వారీగా పురోగతిని పరిశీలిస్తూ, తణుకు సెక్షన్ ఉత్తమ ప్రదర్శన కనబరుస్తోందని అభినందించారు. అలాగే ఆచంట, నరసాపురం, పాలకొల్లు సెక్షన్లలో పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అయితే భీమవరం, ఆకివీడు, పాలకోడేరు సబ్‌డివిజన్లలో పనుల పురోగతి మందగించడం పట్ల సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ప్రతి సెక్షన్‌లో నెలకు కనీసం 60 సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. సోలార్ పవర్ యూనిట్ల స్థాపన వల్ల కలిగే ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం గృహాలపై సోలార్ యూనిట్ల స్థాపనలో జిల్లా రాష్ట్రవ్యాప్తంగా 7వ స్థానంలో ఉందని, అధికారుల సమిష్టి కృషితో మొదటి స్థానాన్ని సాధించాలన్నారు. అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించే సమయంలో ఇప్పటికే సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసిన గృహాలను ఇతరులకు చూపించి అవగాహన పెంచాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన లబ్ధిదారుల గృహాల్లో 100 శాతం సబ్సిడీతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసే అవకాశంపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఆయా కుటుంబాలకు పూర్తి సమాచారం అందించాలని ఆదేశించారు. లక్ష్య సాధనలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉషారాణి, ఆంధ్రా బ్యాంక్ ఎల్‌డిఎం నాగేంద్రప్రసాద్, అలాగే జిల్లాలోని వివిధ సెక్షన్లకు చెందిన ఏఈలు, డీఈలు పాల్గొన్నారు...

## సెన్సెక్స్, నిఫ్టీ పతనం.. మార్కెట్లను ముంచిన ముడిచమురు!

అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భగ్గుమనడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో సూచీలు పతనమయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 582.86 పాయింట్లు నష్టపోయి 76,913.50 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 180.10 పాయింట్లు క్షీణించి 23,997.55 వద్ద ముగిసింది. ఇరాన్ శాంతి ప్రతిపాదనను అమెరికా తిరస్కరించడం, కీలకమైన చమురు రవాణా మార్గం హర్మూజ్ జలసంధి వద్ద దిగ్బంధనాన్ని తీవ్రతరం చేయడంతో బ్రెంట్ క్రూడ్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుందనే ఆందోళనలను పెంచింది. ఫలితంగా ద్రవ్యోల్బణం భయాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

ఈ ప్రభావంతో ఐటీ, ఫార్మా వంటి డిఫెన్సివ్ రంగాలు మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టపోయాయి. ముఖ్యంగా నిఫ్టీ మెటల్, నిఫ్టీ కన్‌స్ట్రక్షన్ డ్యూరబుల్స్ సూచీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీలో టాటా మోటార్స్, హిందాల్కో ఇండస్ట్రీస్ వంటివి టాప్ లూజర్లుగా నిలిచాయి. మరోవైపు, ముడిచమురు ధరలు 120 డాలర్ల సమీపానికి చేరడంతో రూపాయి విలువ కూడా పతనమైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 95.20 స్థాయికి బలహీనపడింది.

# ఎస్ ఎస్ సి ఫలితాలలో సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థులు

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 30 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం(కేజీబీవి) పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి పాఠశాలకే గర్వకారణంగా నిలిచారు. మొత్తం 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 38 మంది పాస్ అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. స్రవంతి 600 కు గాను 562 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే ఎం వైష్ణవి 543 మార్కులతో ద్వితీయ స్థానం, బి .వైష్ణవి 530 మార్కులతో తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టాపర్స్ గా నిలిచిన బాలికలను ప్రిన్సిపాల్ కవిత అభినందించారు.

# అహోబిలంలో బటర్ఫ్లై విద్యుత్ దీపాల శోభ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 30 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రం నూతన అందాలను సంతరించుకుంది. ఇటీవల ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చొరవతో ఆళ్లగడ్డ నుండి అహోబిలం వరకు రోడ్డు నిర్మాణం పనులు, అహోబిలం గ్రామపంచాయతీలో స్థానికంగా డివైడర్లు ఏర్పాటుతో పాటు బటర్ఫ్లై వీధి దీపాల ను ఏర్పాటు చేయడంతో నూతన శోభను సంతరించుకుంది. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పర్యాటకపరంగా అహోబిలం అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గురువారం అధికారులు బట్టర్ ఫ్లై వీధి దీపాలను ఏర్పాటు చేయడంతో యాత్రికులు ఆసక్తిగా గమనించారు.

# ఎస్ఎస్సి ఫలితాల్లో విద్యార్థులు విజయకేతనం



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 30 నంది పత్రిక** పదవ తరగతి ఫలితాల్లో ఆళ్లగడ్డ పట్టణం లోని విశ్వశాంతి హై స్కూల్, ప్రజ్ఞ హై స్కూల్ 594 మార్కులతో ఆళ్లగడ్డ నియోజకవర్గం లో ప్రథమ శ్రేణిలో ఆళ్లగడ్డలో టాప్ వన్ స్థాయిలో రాణించి ఫలితాల్లో సత్తా చాటారు. విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థిని జే ఎస్ సాయి వైష్ణవి 594 మార్కులతో టాపర్ వన్ గా నిలబడడం జరిగింది, అలాగే ప్రజ్ఞ హై స్కూల్ లో షేక్ దుడియం మహమ్మద్ ఫయాజ్ విద్యార్థి 600 మార్కులకు 594 మార్కులతో మరియు కొర్రపాటి వైష్ణవి 594 మార్కులతో విజేతలుగా టౌన్ టాప్ వన్ గా గెలిచారు . ఈ సందర్భంగా విశ్వశాంతి హై స్కూల్ కరస్పాండెంట్ సి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ విశ్వశాంతి విద్యానికేతన్ ఎస్ఎస్సి ఫలితాల్లో నాడు నేడు ఆళ్లగడ్డ నియోజకవర్గం స్థాయిలో ఫస్ట్ టాపర్ వన్ గా రాణించడం ఉపాధ్యాయుల శ్రద్ధ నిబద్ధత కారణమని విద్యార్థుల శ్రద్ధ తల్లిదండ్రుల సహకారం ఎనలేనిదని తెలిపారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థిని సాయి వైష్ణవి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ శ్రేణిలో రాణించడం డాక్టర్ కావాలన్నా కోరికను అభినందిస్తూ సమాజంలో వైద్యుడే ప్రత్యక్ష దైవం నారాయణ స్వరూపమైన వైద్య వృత్తిని చేపట్టాలన్న అభిలాష భగవంతుని అనుగ్రహం వైష్ణవికి ఆశించిన రీతిలో భగవంతుడు సదా ఆశీస్సులు అందించాలని కోరారు. ప్రజ్ఞ హై స్కూల్ డైరెక్టర్ హేమలత రెడ్డి మాట్లాడుతూ ప్రజ్ఞ హై స్కూల్ నుండి ఇద్దరు విద్యార్థులు 594 మార్కులతో నియోజకవర్గ స్థాయిలో టౌన్ స్థాయిలు పట్టణ స్థాయిలో టాప్ వన్ గా రాణించడం ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల శ్రద్ధ తల్లిదండ్రుల సహకారం విజయానికి మూల కారణం అన్నారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ ఫయాజ్ విద్యార్థి సివిల్ ఇంజనీర్ కావాలన్నా కె వైష్ణవి సి ఏ కావాలన్నా కోరికలను అభినందిస్తూ ఇద్దరు విద్యార్థులు వారు ఎన్నుకున్న రంగంలో రాణించి ఆళ్లగడ్డ ఖ్యాతిని దేశస్థాయిలో స్ఫూర్తి నింపాలని అలాగే మన ఆళ్లగడ్డ సదువులగడ్డగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయం...

## ఎంఈఓ న్యాయమతుల్లా




**చాగలమర్రి ఏప్రిల్ 30నంది పత్రిక** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పదోతరగతి ఫలితాలలో ప్రభుత్వ బాలుర బాలికల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మండలంలో టాపర్ గా నిలిచారని మండల విద్యాశాఖ అధికారి న్యాయమతుల్లా తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 693 మంది పరీక్షలకు హాజరు కాగా 570 మంది ఉత్తీర్ణత సాధించి 82.25% లో నిలిచారన్నారు. తెలుగు మీడియంలో 653 మంది ఉండగా 537 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. తెలుగు మీడియంలో 36 మంది హాజరు కాగా 29 మంది పాసయ్యారనీ తెలిపారు. ఉర్దూ మీడియంలో నలుగురు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. చాగలమర్రిలోని జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆలియా అనే విద్యార్థిని 585 మార్కులు సాధించి టాపర్ గా నిలిచిందన్నారు. చిన్న వంగలి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు లక్ష్మీదేవి అనే విద్యార్థిని 580 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచిందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో హుస్సేన్ అనే విద్యార్థి 568 మార్కులు సాధించి విజయం పొందారన్నారు. విద్యా బోధనలో సహకరిస్తూ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషి అమోఘమన్నారు.




# మే,1వ తేదీన 2,56, 340 మంది పింఛనుదారులకు రూ.112.82 కోట్ల పంపిణీ-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**ఏలూరుబ్యూరో చీఫ్ , ఏప్రిల్, 30 నంది పత్రిక** : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చీ= భరోసాపించను పధకము మే నెల పింఛను చెల్లింపులు మే, 1వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఏలూరు జిల్లా లో మే, 2026 నెలలో 2,56,340 మంది ఫించన్ దారులకు 112.82 కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతుందని, . జిల్లావ్యాప్తంగా 1 వ తేదీన 100 శాతం పెన్షన్లు పంపిణీ చేయుటకు చర్యలు తీసుకొనటం జరిగిందన్నారు. . అనివార్య కారణంచే 1 వ తేదీన తీసుకోని వారికి 2వ తేదీ న పంపిణీ చేయబడునని, జిల్లా లో 4996 మంధి సచివాలయ మరియు ఇతర ప్రభుత్వ సిబ్బంది తో ఫించనల పంపిణీకి ఏర్పాటు చేశామన్నారు. పింఛను పొందేందుకు పింఛను దారులు వారి సంబంధిత ఇళ్లలో అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారంను సచివాలయ సిబ్బంది ద్వారా అందించి మే,1వ తేదీ ఉదయం 7 గంటల నుండి పించను పంపిణి జరిగే విధముగా చర్యలు తిసుకోవలసినదిగా డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మిని కలెక్టర్ ఆదేశించారు.



# వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన, చైతన్యం కల్పించాలి.





## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్, ఏప్రిల్ 30(నంది పత్రిక):** వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన, చైతన్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అనిల్ కుమార్, వ్యవసాయ, ఉద్యానవన, ఐకెపి సంబంధిత అధికారులతో ఉద్యానవన, ఆయిల్ పామ్ పంటల సాగు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సీజన్లో జిల్లా రైతులు వరి ధాన్యమే కాకుండా ఇతర వాణిజ్య పంటలు, ఉద్యానవన, మల్బరీ, ఆయిల్ పామ్ తదితర పంటల వైపు మొగ్గు చూపే విధంగా చైతన్య పరచాలనీ, అధిక లాభాలు వస్తున్న నేపథ్యంలో కూరగాయలు, ఇతర వాణిజ్య పంటలను సాగు చేస్తే దేశీయ మార్కెట్లో చాలా డిమాండ్ ఉన్నాయని, అందుకు అనుగుణంగా రైతులు పంటలు వేస్తే అధిక లాభాలు వస్తాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మొక్కజొన్న, వరి కొయ్యలను మంటల్లో కాల్చకుండా చర్యలు తీసుకోవాలని, పొలంలో వాటిని సేంద్రీయ ఎరువులుగా మార్చుకునే విధంగా చూడాలని, నేచురల్ ఫామింగ్ వైపు రైతులు దృష్టి పడేలా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతి రైతుకు రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేయాలని, పిఎం కిసాన్ ద్వారా లింకులు ఆన్ లైన్ చేయాలన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఓ పట్టాల విషయంలో సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించి రైతుకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మల్బరీ సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఏడిఏ లు, ఏఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆళ్లగడ్డ వైపిపీఎం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయం.. ప్రధానోపాధ్యాయులు వీరరాఘవయ్య







**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 30 నంది పత్రిక** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పదోతరగతి ఫలితాలలో ఆళ్లగడ్డప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి టాపర్ గా నిలిచారని ఆళ్లగడ్డ వైపిపీఎం ప్రభుత్వ పాఠశాల వీర రాఘవయ్య తెలిపారు గురువారం ఆయన మాట్లాడుతూ 175 మంది పరీక్షలకు హాజరు కాగా 126మంది ఉత్తీర్ణత సాధించి 47 మంది విద్యార్థులు పరీక్షలు తప్పారని. ఇద్దరు విద్యార్థులు ఆప్సేంట్ అయ్యారని 72.% లో నిలిచారన్నారు. డి స్వాతి 581 మార్కులతో విజయం పొందారన్నారు. సింహ 560 మార్కులతో విజయం సాధించారని బి లావణ్య 555 మార్కులు సాధించిందని 500 మార్కులతో 14 మంది విద్యార్థులు విజయం సాధించారని ఆయన తెలిపారు బోధనలో సహకరిస్తూ పాఠశాల ఉపాధ్యాయుల కృషి అమోఘమన్నారు. టాపర్గా నిలిచిన విద్యార్థులు అందర్నీ ప్రధాన ఉపాధ్యాయులు వీరరాఘవయ్య అభినందించారు.

## కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలే మిన్నగా భావిస్తున్నదని సిపిఐ జనగామ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాజిరెడ్డి అన్నారు. కార్మికుల పట్ల బిజెపికి కనీస సానుభూతి కూడా లేకుండా పోయిందన్నారు. మేడే సందర్భంగా ఆయన కార్మికులకు అభినందనలు తెలిపారు. కోట్లాది మంది కార్మికుల వేతనాలపై, ఉపాధిపై, హక్కులపై దాడి చేస్తున్నది. లేబర్‌కోడ్ల ద్వారా జాతీయ కనీస వేతనం పేరిట రోజుకు రూ.178 కన్నా తక్కువ వేతనాలు ఇవ్వకూడదంటున్నది. ఇంతకంటే ఎక్కువ వేతనాలను ఏ యాజమాన్యం ఆచరణలో చెల్లించదు. 300 లోపు కార్మికులు పని చేసే సంస్థలను యాజమాన్యాల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఈ 300 కార్మికుల సంఖ్యను తమ ఇష్టానుసారం పెంచుకునే హక్కును రాష్ట్రాలకు కట్టబెట్టింది. రాష్ట్రాల్లో ఉన్న వివిధ సంక్షేమ బోర్డులను నిర్వీర్యం చేసి గుత్తాధిపత్యాన్ని కేంద్రం తన గుప్పెట్లోకి తీసుకున్నదని ఆరోపించారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లారుమెంట్ పేరుతో రెగ్యులర్ ఉద్యోగాలకు తిలోదకాలిచ్చే విధానాలను అమలు చేస్తున్నది. ఈ పేరిట అతి తక్కువ వేతనాలతో కార్మికులను దోపిడీ చేయడానికి కార్పొరేట్ యాజమాన్యాలకు బిజెపి ప్రభుత్వం మార్గం సుగమం చేస్తున్నదని మండిపడ్డారు వీటికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో ఐక్య పోరాటాలు పెంచాల్సి ఉందన్నారు. సంఘటిత రంగ కార్మికులు సంక్షేమ పథకాలు, సమగ్ర చట్టం చేయాలని,ప్రభుత్వ పథకాల్లోని అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్రశిక్ష, వెలుగు, ఉపాధి హామీ, 108, 104, ఆయుష్, తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి వివిధ పథకాల్లోని వారిని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ చేశారు.

## శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 30నంది పత్రిక** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం రాత్రి జువ్వలపాలెం రోడ్డులోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించి శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హరి సూర్యప్రకాశరావు, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణ రాజు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు నారాయణచార్యులు పూజల నిర్వహించి వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించారు. జిల్లా కలెక్టర్లు దుస్సాలువా, పూల దండలతో ఘనంగా సత్కరించి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ దంపతులు కూడా స్వామివారిని దర్శించుకుని, ఆశీర్వచనాలను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంలో తహసిల్దార్ రావి రాంబాబు, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఆలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# శ్రమదోపిడీని ప్రోత్సహిస్తున్న పాలకులు !

శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది ఏదీ లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. కార్మిక లోకాన్ని తట్టి లేపిన విప్లవకారుడు శ్రీశ్రీ. అయితే దేశంలో ఐటి విప్లవం వచ్చిన తరవాత పాలకులు కార్మికులను పట్టించుకోవడం మానేశారు. నేటికీ వారి బతుకులు ఛిద్రం అవుతున్నా కనీసం పలకరింపులు, సానుభూతి వచనాలు లేవు. ఇప్పుడు కార్మికులంటే కేవలం కర్మాగారాల్లో పనిచేస్తున్నవారే కాదు. రోడ్డుమీద పడి పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కార్మికులే. వారికి ముఖ్యంగా ఆరోగ్య, ఆర్థిక భద్రత లేదు. ఆకాశ హర్మ్యాలను కడుతున్నా.. కుటుంబానికి దూరంగా ఊడిగం చేస్తున్నా కూలీ తప్ప పెద్దగా ప్రయోజనాలు కలగడం లేదు. వీరందరికీ ప్రధానంగా ఆరోగ్య వసతి, పెన్షన్ పథకాలు కలగాలి. పనిచేసే ప్రతి ఒక్కరినీ కార్మికులుగా చూడాలి. వారికి విద్య,ఆరోగ్య, పెన్షన్ భద్రత వంటి కనీస సౌకర్యాలు కలగాలి. అలాగే అసంఘటిత కార్మికులను ఆదుకునే ప్రయత్నాలు చేయాలి. పాలకులంతా ఎసి కార్లలో, విమానాల్లో తిరుగుతూ.. ఎసి బంగలాల్లో నివస్తున్నారు. వీరికి సామాన్యుల కష్టాలు తెలియడం లేదు. ప్రజలు కట్టిన పన్నులతో జల్సాలు చేస్తున్నారు. సమాజ గతిని, పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గమే. ఆ శ్రమే వెట్టిచాకిరికి గురవుతోంది. శ్రామికుడు దోపిడీకి గురవుఉతన్నాడు. పరిస్థితులు ఇలాగే ఉంటే.. కష్టించి పని చేసే చేతులు పిడికిళ్లు బిగిస్తాయని గుర్తించాలి. ఉద్యమాలు పుట్టుకొస్తాయి. కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మే డే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరింది. భారతదేశంలో చాలా ఆలస్యంగా కార్మిక దినోత్సవాన్ని జరుపుకున్నాము. 1923 మే 1వ తేదీన మద్రాసులో లేబర్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో తొలిసారి ఈ వేడుకలను జరుపుకున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1వ తేదీని సెలవు దినంగా పాటించడం మొదలు పెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి వచ్చాయి. కార్మిక దినోత్సవం సందర్భంగా చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించి అనేక సంక్షేమ పథకాలు పుట్టుకొచ్చాయి. అలాగే సంక్షేమ పథకాల అమలుకు, నిరసన ప్రదర్శనలకు మే 1వ తేదీ వేదికగా మారింది. ముఖ్యంగా మేడే రోజున కార్మికులు వారి హక్కులను గుర్తు చేసుకోవడం, సమాజానికి వారు చేసిన సేవలకు గాను తగిన గుర్తింపు ఇచ్చి వారిని సన్మానించడం చేస్తున్నాం. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మనదేశంలో ఇతర దేశాల కంటే ముందే కలకత్తాలో కార్మికుల పనిగంటల కోసం హౌరా రైల్వే స్టేషన్లో 1862లోనే సమ్మె చేశారు. 1923లో తొలిసారిగా భారత్ దేశంలో మే డే ను పాటించారు. ఆ తర్వాత 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో అప్పటి నుంచి కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది. దీంతో మే డే పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మిక వర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. మనదేశంలో అసంఘటిత రంగం పూర్తిగా నిరాదరణకు గురవుతోంది. నిర్మాణ, వ్యవసాయ, గిర కార్మిక రంగాలు పూర్తిగా వెలివేయ వడ్డాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. సామాజిక న్యాయం, అందరికీ గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడానికి పాలకులు ముందుకు రావాలి. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయి స్తున్నారు. ఐటి రంగంలో పనిచేస్తున్న విద్యావంతులైన యువత శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com